# స్మృత్యంజలి

శ్రీ వి. చంద్రమౌళేశ్వరరావు గారు, సీనియర్ సాధకులు, మన యోగ మిత్రులు, 17-7-2012 న మాస్టరుగారి దివ్య సన్నిధికి చేరిరి. వారు మనకు దూరమైనందుకు చింతించు చున్నాము.

శ్రీ చంద్రమౌళేశ్వరరావుగారు యం.యన్. గారి శిష్యులయిన శ్రీ కౌలూరి శీతారామయ్యగారు, శ్రీ పి.యస్.ఆర్.శర్మ గారు మొదలగు సీనియర్ సాధకుల తో దగ్గిర సంబంధము పెట్టుకొని 60 సంవత్సరములపాటు యోగ సాధన శ్రద్ధతో చేసిన సాధకులు. వీరు ఖమ్మం లో చాల సంవత్సరములు ఉండిరి. చివరి రోజులలో హైదరాబాదు చేరినారు. ఖమ్మం లో ఉన్నన్ని రోజులు వారితో నాకు దగ్గిర సంబంధము ఏర్పడి వారి స్నేహము మరపురానిది అయినది. వారి ఇంటి వద్దనే ఖమ్మం లోని సాధకులం కలిసి యోగ సాధన చేసుకునేవాళ్ళం.

చంద్రమౌళేశ్వరరావు గారు 1990 నుండి ఇప్పటి వరకు పిడుగురాళ్ళలో జరిగిన చాల కాన్ఫరెన్స్‌లలో పాల్గొని యోగానందమును పొంది సంతసించిరి. ముఖ్యముగా అక్కడ జరుగు యోగా టీచ్ విధానము వారికి బాగా నచ్చింది. పిడుగురాళ్ళ యోగ సాధకులకు వారి స్మృతులు ఆనందమును, వియోగము దు:ఖమును కలుగజేయును.

పి.యస్.ఆర్. శర్మగారి శుభాసీస్సులతో నేను వారు కలిసి చాల కాన్ఫరెన్స్‌లు జరిపినాము. వారికి జన్మరాహిత్యమును కలిగించాలని కరుణామయుడు అయిన మాస్టరుగారిని కోరుకొనుచున్నాను. వారి సాన్నిహిత్వము కోల్పోయినందులకు నాకు చాల బాధగ నున్నది. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ అనుశోకమును తెలియజేయుచున్నాను.

ఇట్లు
పి. భావన్నారాయణ



09 & 10/ 2012 సెప్టెంబర్- అక్టోబర్ - 2012

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము
(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

విషయసూచిక

| | |
|---|---|
| 1. ఆహ్వానం | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3 - 10 |
| 3. ఫస్ట్ ఆరిజిన్ | 11 - 13 |
| 4. పనిని బట్టి బత్తెం | 14 |
| 5. అనుభవం | 15 - 16 |
| 6. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ | 17 - 21 |
| 7. అపోహలు తొలగించిన అనుభవము | 22 -26 |
| 8. సాధన | 26 |
| 9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 27 -30 |
| 10. మనసే (మ)యంత్రం | 31-32 |
| 11. ప్రాణము | 33-36 |
| 12. మనయోగము- పారిభాషక పద వివరణ -స్పేస్ . . . | 37-39 |
| 12.పరి ప్రశ్న - అర్పణం అంటే ఏంచేయాలి? | 40 -41 |
| 13. సంతాపం | 42-43 |
| 14. సభ్యులకు విజ్ఞప్తి | 43 |
| 15. స్మృత్యంజలి | 44 |

## భృక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671

# కరీమ్‌నగర్ వారి ఆహ్వానము

**13వ సహస్ర సాధక సమ్మేళనం - 2012**

ప్రియమైన యోగ సాధకులకు

పరమ గురువులు మాస్టర్ సి.వి.వి. గారి కరుణా కటాక్షములు మరియు వారి దివ్య ఆశీశ్శులతో . . .

**13వ సహస్ర సాధక సమ్మేళనము, ప్రార్ధనా సమావేశములు**

**13-10-2012** శనివారము, **14-10-2012** ఆదివారము (రెండు దినములు) కరీమ్‌నగర్ పట్టణములోని కిమ్స్ డిగ్రీ మరియు పి.జి. కళాశాల యందు జరుగును.కావున యోగ మిత్రులందరు వచ్చి శ్రీవారి కృపకు పాత్రులు కాగలరనియు ఆశించు చున్నాము.

వేదిక
కిమ్స్ డిగ్రీ కాలేజ్
ఆర్.టి.సి. బస్‌స్టాండ్ వెనుక వైపు
కరీమ్‌నగర్

ఇట్లు
సదా మీసేవలో
జిల్లా సాధక బృందం
మాస్టర్ సి.వి.వి. యోగా కేంద్రం
కరీమ్‌నగర్



# ప్రాసెస్ ప్రీ వ్యూ

**“ మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్” అండ్ “ మాస్టర్స్ రెగ్యులేషన్ ”**

మాస్టరుగారు ఏర్పరచిన నామములలో ఎడ్జస్టమెంట్స్, రెగ్యులేషన్స్ అనేవి రెండు రకముల ప్రాసెస్‌లు. ఈరెండు రకముల ప్రాసెస్‌లను సూక్ష్మముగ మనము గమనించినట్లయిన ఈక్రిందివిధముగ అవి ఉన్నవి.

| | |
|---|---|
| ఎడ్జస్ట్‌మెంట్స్, | రెగ్యులేషన్స్ |
| మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్, | మాస్టర్స్ రెగ్యులేషన్స్ |
| మాస్టర్స్ ఓన్ ఎడ్జస్ట్‌మెంట్స్, | నక్షత్ర రెగ్యులేషన్స్ |
| ఓన్ మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్స్, | ఋషి రెగ్యెలేషన్స్ |
| మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్స్, | ప్లానెటరీ రెగ్యులేషన్స్ |
| సీడ్ ఎడ్జస్ట్‌మెంట్స్, | సెకండ్స్ రెగ్యులేషన్స్ |
| సైట్ ఎడ్జస్ట్‌మెంట్స్, | మినిట్స్ అండ్ అవర్స్ రెగ్యులేషన్స్ |
| మాస్టర్స్ లింక్ ఎడ్జస్ట్‌మెంట్స్, | డేస్ అండ్ ఇయర్స్ రెగ్యులేషన్స్ |
| . . . . . . . . . | . . . . . . . |

పైన పేర్కొన్న రెండు కాలమ్స్ లోని వాటిని పరిశీలించిన ఎడ్జస్ట్‌మెంట్స్ అనేవి రూప రహిత మూలము అయిన ఆత్మ సంబంధ విషయములకు సంబంధించిన నామ రూపముల యొక్క యజమాని అమరికలో అవసరమైన మార్పులను ప్రవేశ పెట్టుట గురించి ఇచ్చిన విషయములు. ఇవి (ఎడ్జస్టుమెంట్స్)యజమాని అయిన 'సెల్ఫ్' ను పరిసరములకు అనుకూలముగ ఒదిగి పోవుటకు, అనువర్తనయోగ్యముగ తనను తను తీర్చిదిద్దుకొనుటకు, తనకు తను ఒక పొందికను ఏర్పరచుకొనుటకు అంతర్యోగ యాగ ఫలితముగ పారమార్థిక ఉన్నతిని పొందుటకు ఇవ్వబడినవి.

రెగ్యులేషన్స్ అనగా సవరణలు. ఈసవరణలు ఎవరికి, ఎందులకు తెలుసుకొనవలసివున్నది.పరిపాలన జరుగవలయునన్న నియమం, న్యాయం (శాస్త్రం),

చట్టం, ధర్మం, మెదలగునవి ఏర్పరచుకొని పరిపాలకులు పరిపాలించెదరు. పైవిషయములలో పరిపాలకులుకూడా అస్వతంత్రులే. చట్టం తనపని తాను చేసుకొని పోవుట అంటే ఇదియే. మూలములో ప్రతి అస్థిత్వమునకు దాని లక్ష్యసిద్ధికి పరబ్రహ్మముచే ఏర్పరచిన మార్గమే ధర్మము. ఆ ధర్మమును ఆయనే స్థాపించినాడు. ఆకారణముననే ఆధర్మము చెడకుండా కాపాడుటకై పరిపాలకులను ఏర్పరచి పరిపాలనకు అవసరమైన విధాయక చట్టమును ఏర్పరచిరి.

జీవకోటి పరిణామ క్రమమును నక్షత్రములు, రాశులు, గ్రహములు, స్పేస్, కాలము, దేశము, వాటికి నియమించిన ధర్మములననుసరించి ఏర్పరచుచున్నవి. జీవకోటి కర్మ బంధముననుసరించి వారి ఉన్నతికి అవసరమైన ధర్మములను వారికి కేటాయించి పరిపాలకులు పరిపాలించెదరు. వీరిని హైరార్కీస్(hierarchies) అందురు. హైరార్కీస్ అనగా ఏమిటో విపులముగ తెలుసుకొందము.

హైరార్కీస్ అనగా అధికార క్రమము. అధికార సోపానము. అధికార పరంపర. జీవ క్రమానుగతి నిర్దేశ దైవీయ సింహాసనస్థులు. మనస్సు గ్రహించగల ప్రదేశములు, వస్తువులు, నామ రూపములు, విలువలు గల తత్వములు, ద్రవ్యరాశి, మొదలగు విషయ వర్గీకరణ గలవానికి అస్థిత్వము(జీవము), ఉనికిని కలుగచేసి, పైనుండి క్రింది లెవెల్ వరకు అన్ని లెవెల్స్‌లో వాటిని క్రమబద్ధీకరించి, సుశిక్షితపరచి, ఒకదాని తరువాత ఒకటిగ, సైక్లిక్‌గ, పనిచేయగలందులకు వాటిని నిర్ధారించి, ఆజ్ఞాపించబడ్డ ఒక 'మూస' ను హైరార్కీస్ అంటారు.

ఈ హైరార్కీస్ తమ కంటే ఉన్నతమైన లెవెల్ లోని సుపీరియర్(తనకంటే ఘనమైన, శ్రేష్టమైన, దివ్యమైన)తో సరాసరి అనుసంధానమై వుండును. అదేవిధముగ తన క్రిందిలెవెల్ లోని తన విధేయ ఉపఅధికారితో అనుసంధానమై తన క్రియావిధానమును నడుపును. అతి నిడివైన అధికార గణము గల హైరార్కియల్ వ్యవస్థ లేక వ్యవస్థయొక్క సమన్వయ విధిని నిర్వర్తించే అవయవముల సముదాయము తన కర్తవ్య నిర్వహణ కొరకు ఒక ప్రత్యామ్నాయ ఉప వ్యవస్థను ఏర్పాటుచేసుకొనగలదై



ఉండును. వర్టికల్‌గ తన సుపీరియర్ తో అనుసంధానము లేని స్థితులు తను ఉన్న లెవెల్ లోనే ఇతర స్థితులతో అనుసంధానమై వాటి ద్వారా ఇతర ఉన్నత అధికార స్థితులతో ప్రమేయము కలిగి ఉండును. ఈ హైరార్కియల్ వ్యవస్థ పైవిధముగ ఒక ఐక్య వేదిక ఒకటి పై అంతస్థున కలిగి ప్రతి లెవెల్ నందును అది శాఖ ఉప శాఖలై తమ విధి నిర్వహణను చేయును.

ఈ హైరార్కీస్ తమ దాకా వచ్చిన ఇండివిడ్యువల్ అస్థిత్వములకు వాటి కర్మ బంధనముననుసరించి ఇతర అస్థిత్వములతో(పంచభూత తన్మాత్రలతో, గుణగణములతో) అనుసంధాన పరచుట, వాటిని వాటి కేంద్రము వైపునకు (వర్టికల్‌గా) నెట్టి వాటికి తగిన రూప స్థితులను ఏర్పరచి ప్రాపంచిక కర్మానుసరణిని కల్పించి ఆధ్యాత్మిక ఉన్నతిని కల్పించుట వాటి కార్యక్రమము.

ఒక ఇండివిడ్యువల్ అస్థిత్వము తన లోని తనకు అక్ఖరలేని వ్యర్ధపదార్ధములను నిర్మూలించుకొనుటకు, తనకుగల అవిద్యను (చైతన్యరహిత స్థితులను) సంపూర్ణ చైతన్యవంతము(జ్ఞానవంతము) చేసుకొనుటకు, తనలోని తన (అంశను) అస్థిత్వ భాగమును విశ్వాంతరాళమునకు నెట్టుట జరుగును. ఆవిధముగ విశ్వములోనికి వచ్చిన కించిత్ జ్ఞాన అంశ అయిన ఆత్మ జీవాత్మ ఆధారముగ పరిణతిని పొందగోరి విశ్వ ప్రణాళిక అయిన పరిణామ క్రమమును ఆశ్రయించును.

ప్రస్థుతము ఆవిధముగ ఏర్పరుపబడిన పరిణామ క్రమ గతి లోని ఇండివిడ్యువల్ యొక్క తొడుగు అయిన జీవాత్మ పరిణామ క్రమమును ఎదిరించు స్థితికిచేరి తన అహంకారమును ప్రకటించుచున్నది. అందువలన ఇండివిడ్యువల్ యొక్క పారమార్ధిక పరిణామక్రమము పురోగతి చెందుటలేదు. లక్ష్యస్థితిని చేరుట దరిదాపులలో లేదు. అందువలన పరబ్రహ్మము ప్రస్థుత విధాయక చట్టమును మార్పు చేయతలచి సవరణ నిమిత్తం జీవకోటిలో తానూ ఒకడిగ ప్రవేశించి, ప్రస్థుత చట్టములోని వక్రీకరణ లోతుపాతులను గమనించి, ఈ చట్టము ఎట్లా పర్యవసానము కాబోవుచున్నదో తెలుసుకొని ఇండివిడ్యువల్ ను ఒక స్పెసిఫిక్ ప్యూర్ గా చేయుటకు

హైరార్కీస్ విధి నిర్వహణకు అవసరమైన దిద్దుబాట్లను ఏర్పరచి వాటిని వారు అమలుచేయుటకు అవసరమైన సామర్ధ్యమును వారికి పొందుపరచిరి, వాటిని వారు అమలు పరచునట్లుగ చేసిరి.

ప్రస్థుతము హైరార్కీస్‌కు గల రెగ్యులేషన్స్ ఇండివిడ్యువల్‌కు ఆధ్యాత్మిక ఉన్నతిని ఇవ్వలేకపోవుచున్నవి. ఇండివిడ్యువల్ ను జీవ తత్వమునుండి విడుదల చేయలేక పోవుచున్నది. జీవ కోటింగ్ ను ఆధారము చేసుకొని, జీవలోలునిచేసి, కర్మబంధములో చిక్కుకొనునట్లు చేసి, బానిసత్వ వ్యసనపరుని చేసినది.

ఇండివిడ్యువల్ ను జీవ తత్వమునుండి విడుదల చేయదలచి మాస్టరుగారు భూమిమీదకు వచ్చి నూతన సవరణలను చేసిరి. వాటినే మాస్టర్స్ రెగ్యులేషన్స్ అంటారు. ఈ రెగ్యులేషన్స్ హైరార్కీస్ అమలుచేయుట కొరకు ఏర్పరచబడినవి.

జీవి యొక్క గాసియస్ ఫారమ్ భూమిమీద ఒక స్థూల జీవముగ ఏర్పడుటకు దాని బీజము మెదట మహాపరనిర్వాణ లెవెల్ నందు తయారగును. దాని గాసియస్ ఫారమ్ మీద సూర్య,చంద్ర అగ్ని ఆవరణల ప్రభావముతో అది క్రమముగ ఘనీభవించును. ప్రతితలములోని పరిపాలకులు దానికి అవసరమైన అను సందానములను ఏర్పరచుచు పరనిర్వాణ, నిర్వాణ, బుద్ధిక్, మెంటల్, యాస్ట్రల్, చివరగ యాస్ట్రల్ కండెన్స్ అయి స్థూల జీవముగ ఏర్పడును. జీవిగ అనేక అనుభవములతో తన జ్ఞానమును, తద్వారా చైతన్యమును పెంపొందించుకొనుచు చివరగ జన్మముగింపు, మరల క్రమముగ తిరుగు ప్రయాణంలో స్థూలమును విడుచుట, మెంటల్ లెవెల్ ను విడుచుట, ఆతరువాత బుద్ధిక్ లెవెల్‌ను విడుచుట, అదేవిధముగ చివరగ మహాపర నిర్వాణలోని తన సొంత గాసియస్ ఫారమ్‌ను చేరుట జరుగును. ఈవిధముగ ఇప్పటివరకు అనేక జన్మలను ఎత్తుట జరుగుచునే ఉన్నది. ప్రతి జన్మయందును ఎంతోకొంత పారమార్ధిక ఉన్నతిని పొందుచునే ఉండును. ఈవిధముగ ఇండివిడ్యువల్ ఉన్నతి మెంటల్ లెవెల్ లో రూపా ఫార్మేషన్ వరకు వచ్చినది. ఇంకనూ ఎన్నో జన్మలను ఎత్తవలసి ఉన్నది. ప్రతి జన్మయందును హైరార్కీల



ప్రమేయము, అహంకార జీవ తత్వముతో మెమోరాండమ్‌ను సక్రమముగ పూర్తిచేయక పోవుట, ఆపైన పూర్తిచేయని అనుసంధాన సంబంధములు గతము (పాస్ట్) గ మిగిలిపోవుట జరుగుచున్నవి. ఆవిధముగ ప్రతిజీవి పాస్ట్ ను ప్రజంట్‌ను, అదేవిధముగ రాబోవు జన్మల తాలూకు ఫ్యూచర్ ను తన గాసియస్ ఫారమ్‌లో హైరార్కీస్ అనుసంధాన బంధములను అనుబంధములుగ గాసియస్‌ఫారమ్ అట్టిపెట్టుకొనుట జరుగుచున్నది. జీవుల స్వార్ధచింతన, పరిపాలకుల అధికార వ్యామోహము వలన, హైరార్కీల విధివిదాయక చట్టము సరిగ అమలు జరుగనందున, ఇండివిడ్యువల్ కు పాస్ట్, ప్రజంట్, ఫ్యూచర్ ల బంధనము వీడక మిగిలి ఉండి ఇండివిడ్యువల్‌కు విశ్వములో జీవబంధవిముక్తి జరుగుటలేదు. ఈ విముక్తి కొరకు మాస్టరుగారు ఇండివిడ్యువల్ కు ఎడ్జస్ట్‌మెంట్స్‌ను, పరిపాలకులకు రెగ్యులేషన్స్‌ను ఇచ్చినారు.

ప్రాణము విశ్వ అంతర్గత శక్తి. పరిపాలకులు ఈ ప్రాణశక్తిని జీవి యొక్క ఆరా మీద కేంద్రీకరించుట వలన (ఫోకస్ చేయుట వలన) ఆ జీవి ఆ ప్రాణమును పొందును. ఈ ప్రాణము సహాయముగ తనలో ఉచ్ఛ్వాశ నిశ్వాసలు అనే స్పందనలు ఏర్పడి తన జీవ తత్వమునకు, ఆ జీవ తత్వముతో నడచు అవయవములనే యంత్రములు నడచుటకె పనిచేయును. తనలోని ఝటరాగ్నికి ప్రేరణను కలిగించి,యంత్రముల పముదాయమునకు అవసరమైన పోషకములను అందించును. విశ్వగత ప్రాణము యం.టి.ఎ. గారు చెప్పినట్లు పరదేశీయము. ఈ ప్రాణ ప్రవాహముతో మన అంత:కరణ అయిన అంతరాకాశమునకు అంటిన మలినగులను శుద్ధి చేసుకొనుట ఎన్నటికినీ జరుగదు. ఈ విషయమును ఈ క్రింది ఉదాహరణ ద్వారా అవగతమగును.

ఉదాహరణ : సముద్రపునీరును మరగబెట్టి ఘనీభవింప చేస్తే మనకు ఉప్పు వస్తుంది. ఈ ఉప్పులో ముఖ్య భాగము సోడియమ్ క్లోరైడ్. కానీ దానిని స్వచ్ఛమైన సోడియమ్ క్లోరైడ్ అనలేము. దానిలో అనేక సాల్టులు కూడా ఉన్నవి. మనము దానిని ప్యూర్ సోడియమ్ క్లోరైడ్ గా మార్చవలసి వచ్చిన పైన సముద్రమునండి వచ్చిన ముడి పదార్ధమును మంచి నీటిలో కరగించి సాంద్రత పెరుగునట్లుగ మరగించి

చల్లబరచిన దానిలోని సోడియమ్ క్లోరైడ్ ప్రెసిపిటేట్ అగును. అట్లు ప్రెసిపిటేట్ పైన ఉన్న ద్రవములో అనేక ఇతర లవణములు ఉండిపోవును. ఆ వచ్చిన ప్రెసిపిటేట్ ను మరల మరల మరిగించి ప్రెసిపిటేట్ ను తీసిన అప్పుడు మనకు చాల వరకు ప్యూర్ గ నున్న సోడియమ్ క్లోరైడ్ వచ్చును. ఈ విధముగ మురికిగ నున్న సోడియమ్ క్లోరైడ్ స్వచ్ఛతకు దగ్గిరగా చేరనట్లుగ ఉద్ధరింప బడినది. ఈ ప్రాసెస్ లో స్వచ్ఛమైన నీరుకు బదులుగ సముద్రపు నీటినే వాడిన మనము ఎన్నటికీ, ఎన్నిసార్లు పై ప్రాసెస్ లను చేసినను స్వచ్ఛమైన సోడియమ్ క్లోరైడ్ ను తయారు చేయలేము.)

ఇప్పుడు మన పరిస్తితి గమనిద్దాం

ప్రతి ఇండివిడ్యువల్ కు రెండు స్థితులు కలవు.

1. విశ్వ పాలకుల ద్వారా ఏర్పరచ బడిన దేహ సముదాయము
2. వాటికి అంతరముగ నున్న అనేక సొంత అస్థిత్వ స్థితులు

మెదటి దానిలో పరదేశీయ ముడి పదార్ధము. రెండవ దానిలో స్వదేశీయ ముడి పదార్ధములు కలవు. విశ్వములోని ప్రాణ శక్తిని వాడి విశ్వము వలన ఏర్పడిన రూప స్థితులను శుభ్రపరచుట సరుగదు అని పై ఉదాహరణ వల్ల తేట తెల్లమైనది. విశ్వమునుండి గ్రహించిన ప్రాణశక్తి ఎట్లాగూ ఇండివిడ్యువల్ యొక్క హయ్యర్ లెవెల్స్ ను శుద్ధ పరచలేవు. అందువలన విశ్వ ప్రాణ శక్తిని పరిపాలకులద్వారా పొందుట ఆపివేసి సొంత ప్రాణ శక్తిని పొందగల మార్గములను అన్వేషించాలి. దానినిమిత్తమే మాస్టరుగారు న్యూ డైరెక్ట్ లైన్ ను ప్రవేశ పెట్టారు.

న్యూ డైరెక్ట్ లైన్ లో పాలకులతో ప్రమేయము లేదా అంటే ఉన్నదనే చెప్పాలి. అది ఎట్లా ఉన్నదో గమనిద్దాం.

గుడ్ డోమ్ నుండి పాలకులపై ఫోకస్ కాబడిన ప్రాణ శక్తి ని జీవులకు అందించుట పాలకుల పని. ఆవిధముగ వచ్చిన ప్రాణశక్తి పరదేశీయము. మరి మనకు సొంత ప్రాణశక్తి ఎలా వస్తుంది?






పరబ్రహ్మము ద్వారా మన సొంత హయ్యెస్ట్ కు వచ్చిన ప్రాణ శక్తి విశ్వ పాలకుల మీద ఫోకస్ కాబడి అది మన విశ్వ అంతర్గత రూప స్తితులమీద పరిపాలకులచే ఫోకస్ చేయ బడుతుంది.ఆ వాధముగ వచ్చిన ప్రాణ శక్తి మన రూప స్థితులను ప్రక్షాళన చేస్తుంది. ఆ ప్రాణశక్తి ని మనలోని రూప స్థితులలో గల వివిధ అంశముల

మీద ఏ విధముగ పని చేయాలో పరిపాలకులకు క్రియా వాధానములను ఏర్పరచుట జరిగినది. వాటి ప్రకారము మాస్టరుగారి నామములలో సేచనలు జరిగినవి. ఆ సూచనలు సాధకుడు ఆనామములను ప్రాసెస్ చేస్తున్నప్పుడు అమలు పరచ బడును. అందువలన ప్రతి సాధకుడు వాటిని ప్రాసెస్ చేయవలసి ఉంటుంది. మనము మన హయ్యర్ తొ లింక్ అయి ఆ ప్రాణశక్తి ప్రవహించు మార్గమును దాని క్రియా విధానమును నిర్దేశించుట .రుగును. వీటివలననే మన హయ్యర్ వరకు గల అన్ని స్థితులు శుద్ధి కాబడును.

మనము న్యూ డైరెక్ట్ లైన్ లో ఉద్ధరింపబడుటకు ప్రయత్నము చేయుచూ పాత పద్ధతిలో కూడా ప్రాణశక్తిని పొందిన ప్రతి సారీ కొంత పరిశుద్ధత పొందుట, మరల అపరిశుద్ధతను కలుపుట జరిగి ఎన్నటికినీ పరిశుద్ధులము కాలేము. ఇది విపులీకరించ వలసిన అవసరము లేదని నా ఉద్దేశము.

ప్రతి జీవి ఈ విశ్వములో జన్మ ఎత్తుటకు పాలకుల ద్వారా ఒక మెమోరాండమ్‌ను ఏర్పరచుకొనును. ఆ మెమొరాండమ్‌ను ఏర్పచుపాలకులలో ముఖ్యులు ఋషులు, రాశీచక్రములోని రాశులు, నక్షత్రములు, గ్రహములు, మెదలగువారు. వీరందరకు గతములో నున్న చట్టబద్ధ విధులకు తోడుగ ఆధ్యాత్మిక పురోగతికి, జీవిలోని అన్ని రకముల బంధములనుత్రోసి వేయుటకు అవసరమైన కొన్ని సవరణ సూత్రములను ఏర్పరచిరి. మాస్టరుగారు చెప్పిన స్పెసిఫిక్ ప్యూర్ స్థితికి ప్రతి ఇండివిడ్యువల్ చేరవలయునన్న ఈ నూతన విధానమును తనలో అమలు జరుపుకోనవలయును. రెగ్యులేషన్స్ పాలకులకే మనకు కాదు అనే అభిప్రాయము కొంతమందిలో కలదు. అది సరియయిన ఆలోచన కాదు. పైనతెలిపిన వివరణను అర్ధము చేసుకొన్న ఈ విషయము రూఢి కాగలదు. జీవి పొందవలసిన పారమార్ధిక విషయములను అందించగలందులకు పాలకుల పరిపాలనలో చేయబడిన మార్పులే మాస్టర్స్ రెగ్యులేషన్స్. అవి ఇండివిడ్యువల్ యొక్క పారమార్ధిక పురోగతి కొరకే.

మిగతా . . . .రాబోవు సంచికలో



# FIRST ORIGIN
## under Master's view

. . . . గతసంచిక తరువాయి

**విద్య - అవిద్య :** చీకటి అనే దోషం చేత త్రాడు పాముగా కనబడినట్లు, చీకటి తొలగగనే దానిని త్రాడుగ గుర్తించినట్లు, నిద్ర అనే దోషం చేత స్వప్న జగత్తు కనబడి నిద్ర పోగానే స్వప్న విషయములు నిజముగ లేనివిగ గుర్తించినట్లు, అజ్ఞానము చేత జీవుడు బద్ధుడైనాడు కాని నిజముగ అబద్ధుడు. నిజముగ నిత్యుడు. బద్ధునిగ తెలియజేయునది అవిద్య. ఇదియే మాయ. అబద్ధుడుగ తెలియబడుటయే సత్యము. మాయ అయిన నిద్ర పోగానే స్వప్నము నశించినట్లుగ అవిద్య తొలగగనే ఈ జగత్తు స్వప్నము మాదిరి మాయమగును.

**వ్యవహారిక సత్ :** సాధారణ వేడి ఆవరణలో నీరు ఉంటుంది. ఆవరణ వేడిమి పెరిగిన, నీరు రూపాంతరము చెంది ఆవిరి అవుతుంది. ఇది అందరకు తెలిసిన విషయమే. అది నీరుగా ఉన్నప్పుడు కూడా దాని చుట్టూ కొంత మేర ఆవిరి వుంటుంది. కానీ అది అదృశ్య స్థితిలో ఉంటుంది. అదే విదముగ ఈ జగత్తు , బ్రహ్మ వేరు వేరుగ ఆవిరి నీరూ రెండూ ఉన్నట్లుగ, రెండూ ఉంటవి. ఈ రెండు స్థితులు కాక ఈ రెండింటి మధ్య అనేక స్థితులు ఉంటవి. అవియే వివిధ లోకాలు. ఈ విధమయిన ఇది ఉంటూ, అది ఉండటము అనే సహ అనుభూతి ఉంటుంది. అంతేకాని ఏదో ఒక్కటే ఉంటుంది అనుట సరికాదు.

**మాయావాదం: 1.** ఒక ఇంద్రజాలికుడు రోడ్డుమీద తన విద్యను చూపించు చున్నాడు. అతనికి తోడుగ ఒక పిల్లవాడు చూడటానికి వచ్చిన వాళ్ళ వద్ద డబ్బులు అడుగుకొనుచున్నాడు. అందరూ అతనికి ఎంతో కొంత చిల్లర డబ్బులు ఇస్తున్నారు. గారడీ చేసేవాడు ఇంతలో ఒక బంతిని తీసుకొని పైకి విసిరివేసాడు. అది క్రింద

పడలేదు. అందరూ గమనిస్తూనే ఉన్నారు. ఇంతలో గారడీవాడు ఒక నిచ్చెన తీసుకు వచ్చి "ఈ నిచ్చెనతో ఈ పిల్లవాడిని స్వర్గానికి పంపిస్తాను చూడండి" అని అన్నాడు. ఆ పిల్లవాడు నిచ్చెన ఎక్కుతూ నిచ్చెన తరువాత కూడా ఎక్కుతూ ఆ తరువాత కనబడకుండా పోయాడు. అందరికి ఆశ్చర్యం వేసింది. ఇది జరుగుతూ ఉండగా ఒకతను ఫొటో తీసాడు. కానీ ఇవి ఏవీ ఫొటోలో రాలేదు.

2. ఒక ఇంద్రజాలీకుడు ఒక గ్రామానికి వెళ్ళి గ్రామస్తులందరిని పిలిచి, "నేను ఈ పెద్ద భవనాన్ని మ్రింగివేయ గలను చూడండి" అని చెప్పి అందరూ చూస్తూ ఉండగా ఆ భవనం ముందు నోరు తెరుచుకొని నుంచొని భవనాన్ని మ్రింగేశాడు. అక్కడ ఉన్నవాళ్ళు అందరు ఆశ్చర్య చకితులై కోలాహలం చేస్తున్నారు. ఇంతలొ కొంత దూరంలో ఉన్న కల్లుగీయుటకు తాటిచెట్టు ఎక్కిన వ్యక్తి అదంతా చూచి "అతడు భవనాన్ని మ్రింగలేదు, దాని ఎదురుగా నోరు తెరచుకొని నిలబడ్డాడు అంతే" అని బిగ్గరగా చెట్టుపైనుండి అరచాడుట. ' ఓహొ అతడు చెట్టుమీద మిగిలి పొయాడా! అని అతని వైపు చూచాడుట. దానితో చెట్టుమీద ఉన్న వ్యక్తి "ఔను ఔను మ్రిగేస్తున్నాడు" అని అంగీకరించాడుట.

ఈ విషయము వల్ల మనకు తెలిసేదేమిటంటే ఇంద్రజాలికునికి తన చుట్టూ ఉన్నవారిని సమ్మోహపరచగల శక్తి ఉన్నది. దాని ప్రభావానికి లొంగిన వారికి అక్కడ ఉన్నవి లేనట్లుగ, లేనివి ఉన్నట్లుగ అతని మాటల ప్రకారము సమ్మోహితులకు కనబడతవి. ఇంద్రజాలీకుడు చెట్టుమీద ఉన్న వ్యక్తిని గానీ, కెమేరాను గానీ సమ్మోహింప చేయలేదు. చెట్టుమీద ఉన్న వ్యక్తి అతని దృష్టికి వచ్చిన తరువాత సమ్మోహింప బడినాడు. ఆ సమ్మోహన శక్తి పదార్ధ విషయాన్ని కప్పివేసింది అని తెలియుచున్నది. భగవంతుని సమ్మోహన శక్తి లోనో లేక ఆయన స్వప్నముగనో మనము ఉన్నాము అని మాయా సిద్ధాంతము చెప్పుచున్నది.

మాయ అనగా ఉన్నది ఉన్నట్లుగ తెలియక పోవుట. జీవన్ముక్తులు తప్ప



అందరూ ఈ మాయా ప్రపంచమున ఉన్నవారే.

ఈ మాయకు ఆవరణ శక్తి, విక్షేప శక్తి అని రెండు శక్తులు ఉంటాయి. మొదటి శక్తి చేత పరమార్ధ తత్వాన్ని కప్పివేసి, విక్షేప శక్తిచేత లేని ప్రపంచాన్ని చూపిస్తుంది. మాయ యొక్క స్వరూపం తెలుసుకున్నవాడు జ్ఞాని. జ్ఞానికి అద్వితీయ పరబ్రహ్మము మాత్రమే కనబడి మిగిలినదంతా వట్టిది అని తెలియ బడుతుంది.

ఈ జగత్తు పరబ్రహ్మ మీద మాయామాత్ర కల్పితమని అద్వైత సిద్ధాంతం. ఆకాశంలో విలీనం అయినట్లు కనబడే నీలాకాశం స్వరూపం తెలుసుకొనడం ద్వారా నీలం ఆకాశంలో విలీనం అయినట్లుగా, ఆత్మ యొక్క యదార్ధ స్వరూపం తెలియగనే ఈ ప్రపంచం అంతమంది విలీనం అవుతుంది.

ఉపనిషత్తుల ప్రకారం ఈ జగత్తు మాయ కాదు. మాయతో కూడి ఉన్న బ్రహ్మమే ఈ జగత్తుకు కారణం. ఇంద్రజాలికుని లో గల మాయాశక్తియే ఉన్నది లేనట్లుగ, లేనిది ఉన్నట్లుగ కనబడుటకు కారణము.

సముద్రములో అలలుగ కనబడునవన్నింటికి కారణం సముద్ర జలమే కానీ అలలకు అసలయిన అస్థిత్వం లేదు.

పైన చెప్పిన మాయ పరబ్రహ్మ అధీనమే కాని దానికి స్వతంత్ర ప్రతిపత్తి లేదు అని ఉపనిషత్తులు చెప్పుచున్నవి.

మాయ పరబ్రహ్మ రూపమే, అది పరబ్రహ్మనుండి ఉద్భవించినది అని చెప్పుట వలన పరబ్రహ్మము ఎంత నిత్యమో ఈ మాయ కూడా అంత నిత్యమైనదియే అని చెప్పవలసి వస్తుంది. మన పరంగా చూస్తే ఈ మాయ సత్యము కాదు, అలాగని అసత్యము కాదు. అందువలన ఈ మాయ అనిర్వచనీయం. ఈ మాయలోని జగత్తు కూడా అనిర్వచనీయం.

మిగతా . . . .రాబోవు సంచికలో

# పనిని బట్టి బత్తెం

ఈ విశ్వ పరిణామక్రమమును పరిపాలించేవాడు ఈశ్వరుడు. వారి వారి కర్మానుసారము ఫలములను ఇచ్చేవాడు ఈశ్వరుడు. ఈశ్వరుడే సగుణ బ్రహ్మము. అసలు బ్రహ్మము నిర్గుణము అచలము. సగుణ బ్రహ్మమునకే ఈశ్వరుడని పేరు. ఈతడు వారి వారి కర్మారుసారము ఫలితములనిస్తాడు. అతడు ఒక ఏజంటు అన్నమాట. పనినిబట్టి బత్తెం ఇస్తాడు. అంతే. ఆ ఈశ్వర శక్తి లేనిది ఏ కర్మ నడవదు. ఏపని జరుగదు.

విక్రమార్కుడు పాదరక్షల ప్రభావము వల్ల బ్రహ్మలోకానికి వెళితే బ్రహ్మదేవుడు సంతసించి వరం కోరుకోమన్నాడుట. "అయ్యా మీరు సృష్టించేటప్పుడు వారి వారి కర్మానుసారం ఫలితాలన్నీ నుదుట వ్రాస్తారని ఆ వ్రాత తప్పదనీ శాస్త్రాలన్నీ ఘోషిస్తున్నవే. ఇప్పుడు నాకు వరాలు ఇస్తానంటారు. నుదిటి వ్రాత చెరిపి మళ్ళీ వ్రాస్తారా? లేక పై పైన దిద్దుతారా? " అన్నాడట విక్రమార్కుడు.

బ్రహ్మ అతని వివేకానికి సంతసించి చిరునవ్వుతో "ఏమీ లేదు వాళ్ళ వాళ్ళ కర్మానుసారం ఏది ప్రాప్తమో అదే వాగ్రూపంగా వస్తుంది. ఆహా ఇచ్చామంటాము. అంతే క్రొత్తగా ఇచ్చేదేమిలేదు. ఇది గ్రహించలేక వరములకై తపస్సు చేస్తారు. నీవు వివేకివి గనుక మర్మం కనుక్కున్నావు. అని చెప్పి బ్రహ్మాస్త్రం బహుమతిగ ఇచ్చి పంపాడుట.

కర్మమునఁ బుట్టు జంతువు,
కర్మమున వృద్ధిఁబొందు, గర్మమునఁజెడున్,
కర్మమె జనులకు దేవత,
కర్మమె సుఖదుఃఖములకు కారణమధిపా॥



# అనుభవం

గత 3వ సంచిక తరువాయి . . . . . .

ఈ సందర్భములో మా గురుదేవులు శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారు వారు ధ్యానములో ఉండగా వచ్చిన అనుభవము ఈ క్రింది విధముగ ఉన్నది.

**1.** వారు ధ్యానములో ఉండగా వారి నుండి వారి ఒక రూపము బయటకు వచ్చి వరండాలో తిరుగుచు, ఏదో విషయము మీద ఆలోచనలో ఉన్నది. వర్షము పడుచున్నది. చూరు నుండి నీరు కారుచున్నది. ఆ నీరు తిరుగుచున్న, వారి రూపము మీద పడుచున్నట్లుగ కనబడుచున్నది. అట్లు పడుట వలన ఆ నీరు తగిలినప్పుడు వారికి ఆ స్పర్శ అనుభూతి ధ్యానములో నున్న వారికి అనుభవమునకు వచ్చినది. అప్పుడు వారికి "This is T.V.(thought vision) అనే మాటలు వినబడినవి. వారికి అంతకు ముందు T.V. అనే పదములు పుస్తకముల ద్వారా తెలుసు. అప్పుడు T.V. అనే పదము అర్ధము కాలేదు. ఈ అనుభవము ద్వారా " థాట్ విషన్ " అంటే ఇట్లా ఉంటుంది అనే విషయము అర్ధమయినది.

ఇక్కడ వారికి 'విషన్', విషన్‌కు సంబంధించిన 'థాట్' ఒకేసారి ఇవ్వబడినది. అది విజ్ఞాన విషయకము కూడా అయినది.

**2.** అవి పిడుగురాళ్ళ పంతులుగారు (మాస్టర్ యం.బి.స్ గారు) శరీరము చాలించిన రోజులు. మిద్దెలో మా గురుదేవులు జె.కె.యం. గారు, పుల్లారెడ్డిగారు, మారికొంత మంది సాధక మిత్రులు కలిసి సాధన చేయుచుండిరి. ఆ సాధన విరామ సమయములో పుల్లారెడ్డిగారు జె.కె.యం. గారిని "ఏమి జరిగిందిప్పుడు" అని ప్రశ్నించినారు. జె.కె.యం. గారు "ఏమీ లేదు" అని మిన్నకుండిరి. కాదు "నీవు దాస్తున్నావు" అని పుల్లారెడ్డి గారు అనిరి. అప్పుడు జె.కె.యం. గారు ఈవిధముగ చెప్పిరి. "తలుపులు తెరుచుకున్న శబ్దము, ఆ తరువాత అడుగుల చప్పుడు" వినబడినది అని వారు చెప్పిపరి. అప్పుడు పుల్లారెడ్డి గారు "తలుపులు తెరుచుకొని, పంతులు

గారు రావటము, మిద్దెలో తిరగటము, ఆ తరువాత మీదాకా రావటము నేను చూచుచునే ఉన్నాను.” అని చెప్పిరి. అనగా ఇక్కడ జరిగినది ఒకటే విషయము. అది పంతులుగారు మిద్దెలో సాధకులు సాధన చేయు సమయమున రావటము. కానీ దానిని ఒకరు శబ్ద పరముగ గ్రహించిరి, ఇంకొకరు దృశ్య పరముగ గ్రహించిరి. దీనిని నిజమయిన వర్కింగ్ గా గుర్తించ వచ్చును.

**3.** ఈ మధ్య మేము పిడుగురాళ్ళ యోగా స్కూల్ లో పది మందిమి కలిసి ఒక సాధకురాలికి ట్రీట్‌మెంట్ చేయుచున్నాము. ఆమె రోజూ ఒక కుర్చీలో కూర్చుంటుంది. ఒక రోజు అమె రాలేదు. నేను ట్రీట్‌మెంట్ మొదలు పెట్టబోవుచున్నాను. ఆమె వచ్చిన అనుభూతి కలిగినది. కన్నులు తెరచి చూడగా అక్కడ ఆమె కు కుర్చీ వేసిలేదు. ఆమె కొరకు కుర్చీ వేయించి కోర్సు మొదలు పెట్టుట జరిగినది.మాలో ఒకరికి ఆమె వచ్చి కుర్చీ కోసం నిలబడిన దృశ్యం కనబడినది. నేను అదే సమయములో ఆమె కొరకు కుర్చీ వేయమని అడుగుట జరిగినది.

ఈ విధముగ ఒకే విషయము మీద ఒకరికంటే ఎక్కువ మందికి ఒకే సారి తత్సంబంధ అనుభవము వచ్చుట వలన ఆ వచ్చిన అనుభవమును సత్యమైనదిగ గుర్తించ వచ్చును.

**4.** ఒక రోజు తెల్లవారుఝామున నెంబర్.1 ప్రాసెస్ చేసుకొనుచుండగా నా ఎదురుగా నా రూపము ధ్యానము చేస్తూ కనబడుచున్నది. దానిని చూస్తూ ఉన్నాను. నేను స్థూలంగా నెంబర్.1 ఉచ్చరిస్తున్నంత సేపు ఆ రూపము నోటినుండి అగ్ని మంటలు వస్తున్నట్లుగా కనబడుచున్నది. అది చూస్తుంటే అది ఒక మంచి అనుభూతిగ ఆనందించటము జరిగింది. కానీ తెల్లవారి జనరల్ చేసుకునేటప్పటికి నోరు అంతా పుండ్లుగా పొక్కి పోయింది.

సూక్ష్మ స్థితిలో కనబడిన విషయము స్థూలమువరకు ఘనీభవించుట జరిగిన అట్లాంటి అనుభవమును సత్యమైనదిగ గుర్తించ వచ్చును.



# Symbols - Explanation

## Line , Row and Angle

. . . . గతసంచిక తరువాయి

ఈ విశ్వములో ఒక స్వభావము ఇంకొన్ని స్వభావములతో కలిసి ఏర్పడ్డ గుంపులు(మాంగీస్) మాత్రమే పెర్సానిఫై అయినవి (నామరూపములు పొందినవి). మన యోగ లక్ష్యము ఏమిటంటే ఒక ఇండివిడ్యువల్‌ను డెవలప్ చేసి దానికి బ్రహ్మత్వమును ఏర్పరచవలయును. పై విధముగ పెర్సానిఫై అయిన మాంగీ లనుండి ఇండివిడ్యువల్ ను విడదీయవలయును. అట్లు విడదీసిన ఇండివిడ్యువల్ యొక్క స్థాయిని పెంపొందింపవలయును(అప్ గ్రేడ్ చేయవలయును).

కానీ కుండలినీలకు మూలము ఎపిథీలియల్, ఉలాన్స్ మాత్రమే. అనగా వేరు వేరు అస్థిత్వముల కలయికయే. ఈ విశ్వములో ఆ విధముగనే అవి ఘనీభవించినవి. అందువలన ఈ విధముగ ఘనీభవించిన అస్థిత్వములను అనేక పద్ధతులలో విడదీయవలయును. వాటికి ఏకభావ అస్థిత్వములను దగ్గిరకు చేర్చి ఎడ్జస్ట్‌మెంట్‌ను కలుగజేయవలయును.అనగా వాటిని ఎదిగి ఒదుగునట్లుగ చేయవలయును.

మన యోగములో “లైన్” అనే పదము ఇంకొక అర్థములో కూడ కలదు. మన యోగము పేరు “న్యూ డైరెక్ట్ లైన్” అనగా ప్రతి ఇండివిడ్యువల్ కు వాని ఆది నుండి వాని రూప స్థితి వరకు సరాసరి (డైరెక్ట్) అనుసంధాన పరచబడిన నూతన మార్గము(లైన్). కాస్మిక్ లైన్ అనేది ఇప్పటి వరకు ఉన్న సనాతన మార్గము. కాస్మిక్ రూట్ (మూలము) నుండి ప్రస్థుతము ఉన్న రూపము వరకు ప్రాణ శక్తిని అందించుచన్న మార్గము అదియే సనాతన మార్గము. ఇదియే గుడ్‌డోమ్ నుండి కుండలిని వరకు గల మార్గము. ఈ విషయము అప్రస్థుతము అయినను స్పష్టత కొరకు ప్రస్తావించుట జరిగినది.

"లైన్" అనే పదము "హారిజాంటల్ లైన్", "వర్టికల్ లైన్", "శ్లాంటింగ్ లైన్" అనునవి కూడా కలవు.




వర్టికల్ లైన్ : ఒక ఇండివిడ్యువల్ అంశ లో ఉత్తర దక్షిణ ధృవములను రలపు A B రేఖను వర్టికల్ లైన్ అంటారు.

హారిజాంటల్ లైన్ : పైన పేర్కొన్న వర్టికల్ లైన్ కు అంబ కోణముగా దాని కేంద్రము నుండి పోవు రేఖ CD ని హారిజాంటల్ లైన్ అంటారు.

శ్లాంటింగ్ లైన్ : వర్టికల్ లైన్ నుండి కానీ, హారిజాంటల్ లైన్ నుండి కానీ, కోణమును చేస్తూ సజాతీయ అంశ తో ఏర్పడిన E F అనే "లైన్" ను శ్లాంటింగ్ లైన్ అంటారు.

ఈ ప్రక్క బొమ్మలో చూపినది ఒక పెద్ద మాంగీ ఇందులో $AA_1$ రేఖను సజాతీయ రేఖ అంటారు. $DD_1$ రేఖను విజాతీయ రేఖ అంటారు.




ఇది ఒక పెద్ద మాంగీ



పెద్ద మాంగీ గా చూపినది కొన్ని ఎపిథీలియల్స్ కలయిక మాత్రమే. కానీ ఒక మానవ రూపము ఏర్పడుటకు ఎన్నో విజాతీయ ఎపిథీలియల్స్ ల కూడిక అవసరము. అంత కూడికను బొమ్మలో చూపుట కష్టము. ఊహించుకొనవలసినదియే. మొత్తముమీద ఒక మాంగ్ (గుంపు) ను పెర్సానిఫై చేస్తే అది మాంగీ అవుతుంది. ఆ మాంగీ కి కేంద్రములో గల ఎపిథీలియల్ తన హయ్యర్ తో మహాపర నిర్వాణ వరకు ఆ తరువాత డైరెక్ట్ లైన్ అనుసంధానమైన తరువాత తన సొంత హయ్యర్‌తో లింక్ ఏర్పడుతుంది.

పైన బొమ్మలో చూపిన విధముగ ఒక మాంగీలో అనగా విశ్వములో ఏర్పడిన ఒక రూపమునలో సజాతీయ లైనులు విజాతీయ లైనులు అనేకము ఉండును. వాటిలో ఒక సజాతీయ లైన్ తనచుట్టూ ఉన్న విజాతీయ లైన్ లను ఆ సజాతీయ లైన్ కు తన హయ్యర్ తో లింక్ ఏర్పడినప్పుడు విజాతీయ లైన్ లను గానీ విజాతీయ ఆవరణలను గానీ తన సిస్టమ్ నుండి తొలగించుకొనుటకు మన లైన్ లో అనేక నామములను రకరకముల కోర్సులలో ఇవ్వబడినది. పైనుండి వచ్చుహయ్యర్ ఫోర్స్‌ను వాటి పైన కేంద్రీకరించుట వలన వాటినుండి విముక్తి పొందవచ్చును. వీటి గురించిన ప్రస్తావన అనేక నామములలో ఇవ్వబడినది. ఆయా సందర్భములలో వాటి గురించి తెలుసు కుందాము.

లైన్ గురించి S-course **6**వ నామము లో ఇవ్వబడినది. నిర్వాణ స్థాయిలో సుషుమ్న, పింగళ నాడుల మధ్యభాగమున ఆది అంశతో "లైన్" లు ఏర్పడును. అవి ఏర్పడుటకు కావలసిన యాడ్ అప్ (add-up) అనే శక్తి స్థానములను ఏర్పరచుట జరిగినది. ఇది ఆది అంశలను లైన్ గా కలుపుట వలన మనము గతములో చెప్పుకొనినట్లుగ ఆ ఏర్పడిన లైన్ తన చుట్టూ ఉన్న ఆవరణను ప్రక్షాళన పరచి ఉన్నత స్థితులకు చేర్చును. ప్రతి లెవెల్ లో ఇలాంటి లైన్స్ ను ఏర్పరచి ఆయా లెవెల్స్‌లో వాటి పనిని నిర్వర్తించునట్లు చేయును. నిర్వాణ స్థాయి కంటే క్రింది స్థాయిలో అట్లు లైనులు ఏర్పడుటకు అవకాశము లేదని తెలియుచున్నది.

శుక్ర రెగ్యులేషన్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము air vertical set-up start - విశ్వములోని ప్రతి ఇండివిడ్యువల్ యొక్క ఆది అంశ అయిన యైర్ (air) ను ఉన్నత దశలకు చేర్చుటకు అవసరమైన పద్ధతిలో అనగా ఇండివిడ్యువల్ యొక్క ఆది వైపునకు చేర్చుచూ క్రమ స్థిరత్వమును ఇచ్చుటకు ఇవ్వబడిన రెగ్యులేషన్స్. ఈ శుక్ర రెగ్యులేషన్స్ లో "లైన్" ప్రస్తావన చాల సార్లు వచ్చినది. అందులో కొన్నింటిని ఇక్కడ పొందు పరచు చున్నాము.

1. Outer deposit Albit Kundalini high nature improvement Hiddens Good-Dome exhaust **new line open falls working** enlarge Seventy-four dreams division air vertical set up start. (S.R. 27)

2. Outer capacity high reflections form leading bent sympathetic **Severe corresponds inner line** hinting postures air vertical set up start. (S. R. 286)

3. Silence solve-does hinting waste column weight focus world forcible **form horizontal lines high** corresponds air vertical set up start. (S.R. 383)

4. Severe wonders ground World Pituitary nature normal bent not grade enlarge rotate working orders of **horizontal line** air vertical set up start (S.R. 570)

5. Hinting memorandum exhaust Good-Dome **lines** mechanical powers mental enlarge exhaust difference surface marking sideways air vertical set up start. (S.R. 603)

6. Hint big circles beginning prolong wonders of World Pituitary natures Hiddens hinting hopes **focus line forcible** Communicate Kinds of figures air vertical set up start. (S.R. 1097)

7. High level horizontal motions improvement Hiddens Comet Cosmic system bright transfer timely knowledge hint Settle dome Sulphur gas Oval tyres exhaust pictures prepared **line piston Hiddens work out** air vertical Set up Start. (S.R.1987)

అదే విధముగ మూన్ రెగ్యులేషన్స్ లో కూడా లైన్ గురించి ప్రాసెస్ కొరకు నామములు ఇవ్వబడినవి.

8. Working late honest pendulum auditory highest eyes raise limit lavitation last working **line message make fitted up fill up fixed source.** (Moon R.102.)

9. Pendulum patent declination borings vertical voice connections earth horizontal horn runnings hoist all constitution column of method mental physical fixed fundamental further route borings Direct dynamo **lines of throws** (Moon R.428.)



పైన ఉన్న నామములలో బోల్డ్ లెటర్స్‌లో చూపిన వాటిని బట్టి

1. పై లెవెల్స్ నుండి అస్థిత్వ ధారలు క్రింది లెవెల్స్‌కు దిగి వచ్చి కొత్త లైన్ లు నిర్మాణమగుటకు పని చేయువిధానమును ఈ నామముద్వారా ఏర్పాటు చేయుట జరిగినది.

2. ఈ నామములో సివియర్ లెవెల్స్ అయిన నిర్వాణ, పరనిర్వాణ, మహాపరనిర్వాణ లెవెల్స్‌ను వాటికి అంతరముగ నున్న వాటికంటే సూక్ష్మముగ నున్న "లైన్" ను సంప్రదించి ఆలెవెల్స్‌లోని అస్థిత్వములను వర్టికల్ గా స్థిర పరచుటకు ఇవ్వబడిన నామము.

3. విశ్వములోని హారిజాంటల్ ఫారమ్ లో గల పనికిరాని వ్యర్ధ పదార్ధ ఆధారములను తొలగించుటకు ఉన్నత స్థాయిలోని "లైన్స్" ఆ ఫారమ్‌ను ఉన్నత పరచుటకు ఉత్తర ప్రత్యుత్తరములను జరిపి ఫారమ్ ను వర్టికల్ గా స్థిర పరచుటకు ఇవ్వబడిన నామము.

ఇదే విధముగ మిగిలిన అన్ని నామములలో "లైన్" యొక్క అనేక క్రియా విధానములు ఇవ్వబడినవి.

మాస్టరుగారి యోగము యొక్క విధానము అర్ధము చేసుకొనుటకు ఈ వ్యాసము ఒక మచ్చు తునక. ఒక్క "లైన్" అన్న పదమునకే ఇంత అర్ధము, ఇంత ఉపయోగము ఉన్న, వారు ఇలాంటి పర్యాయపదములు, సింబల్స్ ఎన్నో వాడినారు. వాటన్నింటికి ఇలాంటి ప్రత్యేక గుర్తింపులు, ప్రత్యేక క్రియావిధానములు ఇవ్వబడినవి. వాటి నన్నింటిని వివరముగ అర్ధము చేసుకొనుటకు మనము ప్రయత్నము చేయుదము. వారి యోగము, వారి లిటరేచర్ ఒక ప్రత్యేక విధానమును అనుసరించినది. దీనిని మరి ఏ ఇతర యోగముతోను సరి పోల్చ లేము. ఈ యోగమును శ్రద్ధగ అవగాహన చేసుకొని సాధన చేయవలసి ఉన్నది.

మిగతా . . . .రాబోవు సంచికలో

# అపోహలు తొలగించిన అనుభవము

T.S.Sastry
Satyayogasramam
Warangal

మాస్టరు సి.వి.వి. గారు అందించిన భృక్త రహిత తారక రాజ యోగ మార్గము నందు సాధన చేస్తున్న నాకు చాల సంవత్సరాలుగా కొన్ని అనుమానాలు కల్గినాయి. ఒక రోజు యధా ప్రకారం నా రోజువారి ప్రార్ధన అయిన తరువాత ఆలోచిస్తున్నప్పుడు నాకు తలెత్తిన సందేహాలు యివి.

మాస్టరు సి.వి.వి. గారు సాక్షాత్తు బ్రహ్మాంశ సంభూతులు అంటారు. వారు కుంభకోణము పట్టణంలో జన్మించారు లేదా వారు పోయి పోయి ఆ అరవ ప్రాంతములో మూలనున్న కుంభకోణములో పుట్టటం ఏమిటి? అందునా కావేరి ఒడ్డున జన్మించటం ఏమిటి? నాకు ఇలా అన్పించింది, వారు కనుక ఆంధ్రప్రదేశ్ లో పుట్టి ఉంటే వారిచే వ్రాయబడిన ప్రతి విషయం కూడా తెలుగులో ఉండి, నాలాంటి వాడికి అవగాహనకు సరళంగా ఉండేవి కదా! అని. పవిత్రమైన కృష్ణానది తీరంలో ఉన్న పుణ్య క్షేత్రాలలో ఏదేని పుణ్యక్షేత్రంలో కనక జన్మించి వుంటే మన ఆంధ్రులు, మాస్టరుగారు మాప్రాంతం వాడు అని గర్వంగా చెప్పుకునే వాళ్ళం కదా! అని నాలోని ప్రాంతీయాభిమానం, స్వభాషాభిమానం, కలగలిసిన భావాలు కదిలాయి. సరే అలా జరగాల్సి ఉంది కాబట్టి అలా జరిగింది అని సర్ది చెప్పుకొని తృప్తి పడ్డాను.

ప్రార్ధనా స్థలం నుండి లేచి నా అలవాటు ప్రకారం రేడియో పెట్టుకున్నాను. ఆ సమయంలో ఆకాశవాణిలో బ్రహ్మశ్రీ ఉషశ్రీ గారు వాల్మీకి రామాయణంలో అరణ్యకాండలో గల విశేషాలు చెబుతున్నారు. ఆ ప్రసంగం విన్నాను.

ఆ ప్రసంగంలో సీతారామ లక్ష్మణులు అరణ్యవాసం చేస్తున్న రోజులలో ఒక సారి వారికి అగస్త్యుల వారి దర్శనం చేసుకోవాలనే కోరిక కలిగింది. అగస్త్యుల వారి ఆశ్రమం ఇంకా కొంచం దూరం ఉందనగా ఒక ముని బాలకుని ద్వారా అగస్త్యుల



వారికి తమ రాకను తెలిపి వారి ఆజ్ఞను తీసుకొని రమ్మని వర్తమానం పంపి ఒక్కింత దూరంలో వేచి ఉండగా, ఆ సమయంలో సీతామాత అక్కడ చుట్టూ ఉన్న ప్రకృతి శోభను తిలకిస్తూ ఉన్న సమయంలో ఆమెకు ఒక విచిత్రమైన సందేహం కలిగింది. వెంటనే సీతాదేవి శ్రీరామునితో, నాధా! ప్రస్థుతం సంధ్యా సమయం కదా! ప్రకృతి అంతా చాల శోభాయమానంగా ఉన్నది. ఈ దిక్కు పడమర సంధ్యా సూర్యుడు అస్తమించు చున్న దృశ్యము ఎంతో మనోహరముగ నున్నది. కానీ ఎదురుగా ఉన్న తూర్పు దిక్కున సూర్యోదయ కాంతులుకానవచ్చుచున్నట్లుగా నాకు తోచుచున్నది. ఒకే సమయంలో ( ఏకకాలంలో) సూర్యోదయం, సూర్యాస్తమయం ఎలా సంభవం విచిత్రముగ నున్నదికదా! ఏమిటి ఈ వింత దృశ్యం, నాకు వివరింపవలసినదిగా నా విన్నపము, అన్న సీతా దేవితో శ్రీరాముడు ఇలా చెప్పసాగారు. సీతా నీవు చూచుచున్న సూర్యాస్తమయం యదార్ధము. కానీ తూర్పున కానవచ్చు సూర్యోదయ కాంతులు మాత్రము సూర్యుని కాంతులు కావు. అది అగస్త్య ఆశ్రమము. ఆ కన్పించు దివ్య కాంతులు అగస్త్య మహర్షి యొక్క దివ్య తేజము. వారు అత్యంత తపఃసంపన్నులు. వారి తేజము సూర్య కాంతి కన్న మిన్న అని చెప్పెను. అది విన్న సీతా దేవి ఆశ్ఛర్యము ప్రకటించుచూ ఆహా అగస్త్యుల వారు అంత తేజో మూర్తులు,తపఃసంపన్నులా అయితే వారి గురించి ఇంకనూ వినాలని అనిపించుచున్నది, కావున ముని బాలకుడు వర్తమానము తెచ్చు లోపల ఇంక మరి కొన్ని వివరములు తెల్పగలరని కోరిన దానికి సమాధానముగ శ్రీరాముడు ఇలా చెప్పసాగారు. సప్త ఋషులలో అగస్త్యుడు అగ్ర గణ్యుడు. వారు ఒక్కరే కామ వికారములకు లొంగని ఇంద్రియ నిగ్రహము కలవారు. వారు సర్వ జీవ ఉద్ధరణకై పాటుపడుతున్న మహాత్ములు. వారు హిమాలయములు వదలి దక్షిణ భారత ప్రజలను, జీవరాశిని ఉద్ధరించుటకై దక్షిణ భారతమున స్థిర నివాశ మేర్పరచుకున్న మహాత్ములు. ఉత్తరము నుండి దక్షిణము వస్తూ మధ్యలో ఉన్న వింధ్య పర్వతముల అదుపు లేని పెరుగుదలను అరికట్టి తాను తిరిగి వెళ్ళు వరకు పెరుగుట ఆగి పోవలెనని శాశించి తిరిగి వెళ్ళని తాపసి వారు.

దక్షిణ భారత ప్రజలను ఉద్ధరించుటకై పరమ శివుని గూర్చి ఘోర తపస్సు చేసి పరమేశ్వరుని ప్రత్యక్షము గావించుకొన్న మహాత్ములు. తన తప:ఫలితముగా పరమ శివుని కోరిన వరము ఏమనగా ఉత్తర భారతదేశమున జీవులు,ప్రజలు ఉద్ధరింపబడుటకు పవిత్రమైన ఆకాశ గంగను భగీరథుడు కోరిన ప్రకారము ఇచ్చి ఉన్నారు. మరి దక్షిణ దేశమున నివశించు జీవులకు, మానవులనుద్ధరించు నిమిత్తము అట్టి పవిత్ర గంగ నొకటియు లేదు. అందుకై తమ జటా జూటము నుండి ఒక పవిత్ర ధారను దక్షిణ దేశ వాసులకొరకై వదల గలరని ప్రార్ధించెను. అంత పరమేశ్వరుడు అగస్త్యులవారు పరహితార్ధముతో కోరిన మేరకు దక్షిణదేశమున గంగతో సమాన పవిత్రమైన కావేరి నదిని ప్రసాదించినారు. అంత పరమేశ్వరుడు అగస్త్య మహామునితో యిలా ప్రార్ధించారు, మహాత్మా మీకోరిక నేను తీర్చాను, నాకు కూడా ఒక కోరిక మీద్వారా తీర్చుకోవాలి అని అనిపించు చున్నది. తీర్చగలరని అడిగెను. అందులకు అగస్త్యులవారు అలాగే స్వామీ తెలియజేయగలరని పలికెను. అంత పరమేశ్వరుడు మహాత్మా మీరు సర్వ భాషలయందు ఉద్దండులు. అన్ని భాషలకు సృష్టి కర్త మీరు. ఇప్పటివరకు భూలోకమునకు అందించబడని నూతన భాష నే మీ ద్వారా వ్యాకరణయుక్తముగ నేర్వ వలెనని అన్పించుచున్నది. దయతో నా కోర్కె తీర్చగలరని ప్రార్ధించెను. అంత సర్వ వేద పారంగతుడు మహా తప:శాలి, సర్వ భాషా మూలపురుషుడు, అయిన అగస్త్య మహాముని పరమశివునికి అరవ భాషను వ్యాకరణ యుక్తముగ నేర్పెనని విని యున్నాము. అని అగస్త్యముని కీర్తిని శ్రీరాముడు సీతాదేవికి వివరించెను. అంత సీతాదేవి మరికొన్ని విషయములను తెల్పుమని కోరగా, అగస్త్యుడు సప్త ఋషులలో ఉత్తముడని చెప్పాను కదా! వారు దక్షిణదేశమున స్థిర నివాసము ఏర్పరచుకొనినారని కూడా చెప్పియుంటిని గుర్తున్నదా? శివ పార్వతుల కల్యాణ సమయమున సప్తఋషులు అందరూ వివాహమునకు హాజరయినారు కానీ వారిలో అగస్త్య ముని లేరు. అప్పుడు మిగిలినవారు శివునితో ఇలా అన్నారు. పరమేశ్వరా! చూచారా తమ వంటి వారి వివాహమునకు అగస్త్యడు రాకుండా ఎంత అమర్యాద



చేసాడో! అతను గర్విష్టి అని అన్నారు. అందులకు శివుడు మహామునులారా, అగస్త్యుల వారు రాని కారణము ఏమనగా నేను వారిని వివాహమునకు పిలువలేదు. వారు దక్షిణ భారతమున ఉండి సృష్టి సమతుల్యతను కాపాడుతున్నారు. మీరంతా ఒక వైపు, మరియువారు ఒక్కరే మరియొక వైపు సరి తూగగల శక్తి మంతులు. అందుచే వారిని ఇటకు పిలవలేదు.

వివాహానంతరము మా దంపతులమే వారి కడకేగి ఆశీర్వచనమును పొందగలము అని చెప్పి వివాహానంతరము శివ పార్వతులు అగస్త్యుల వారి ఆశీర్వాదమునకై దక్షిణ దేశమునకు వెళ్ళిరని తెల్పెను.

అగస్త్యులవారి మహత్యమును వీనుల విందుగ విన్న సీతాదేవి పరమానంద భరితురాలై ముని బాలకుడు కొని తెచ్చిన సమాచారముతో ముందుకు సాగారు.

ఈ ప్రసంగము రేడియోలో విన్న తరువాత నాకు కిలిగిన సందేహాలు చాల వరకు తీరినవి. వారు కోరి తెచ్చిన కావేరీ తీరములో వారు పరమేశ్వరునికి తెల్పిన అరవ భాషా ప్రాంతములో జన్మించుటకు పూర్వ జన్మ వాసనలు కారణమైనట్లు నాకు భోద పడినది. మరి కుంభకొణమున జన్మించుటకు గల కారణము మిగిలినది.

విశ్వ సృష్టి ప్రారంభమునుండి ఇప్పటి వరకు భూమి మీద జరిగిన సృష్టి అనేక మార్లు అత్యంత అభివృద్ధి చెంది మహా ప్రళయము సంభవించి మరల పున: సృష్టి జరగటం అభివృద్ధి చెందటం తిరిగి మహా ప్రళయము ఇలా అనేక మార్లు జరిగినది అన్నది చరిత్ర.

అయితే క్రితములో జరిగిన సృష్టి చివరలో మహా ప్రళయమును గుర్తించిన మహాత్ములు కొందరు సృష్టిని పూర్తిగా నశించి పోవుటను నివారించుటకు, అప్పటి సృష్టిలోని ప్రతి జీవి యొక్క సూక్ష్మ రూపములను బీజ రూపములుగ ఒక ఘటము (కుంభము) నందు నిక్షిప్తము చేసినారట. మహా ప్రళయములో ఘటము నీటిలో తేలి ప్రళయాంతమున కుంభమునందలి బీజములు అన్నియు భౌతిక రూపము చెంది

సృష్టి ప్రారంభించబడినది. ఆ కుంభము కుంభకోణమున ఉండిన కారణంగాను, (కోణము అనగా దాని పైభాగము) ఆ కుంభము పైభాగముఅయిన రంధ్రము ద్వారా సృష్టి ప్రారంభమగుట కారణంగా ఆ ప్రదేశము కుంభకోణము అయినదని, ఆ ప్రదేశములో అగస్యముని కుంభేశ్వరస్వామిని ప్రతిష్టించినారని, స్థల పురాణము తెలుపుచున్నది.

కనుక ప్రస్తుత సృష్టి ప్రారంభము కుంభకోణ నగరమున జరిగినది. మాస్టరు సి.వి.వి. గారు సృష్టిని ఉద్ధరించి పరిపూర్ణ స్థితికి నడిపించు కార్యక్రమమున అవతరించిరి కాన సృష్టి మూల ప్రదేశము నుండి చేయవలసిన మార్పులను ప్రారంభించుటకై కుంభకోణ పట్టణమున అగస్య అంశ తో కుంభరాశిలో కుంభ యుగములో జన్మించినారని తెలిసినది. ఇది సమంజసమే కదా! మన పెద్దలు అంటున్న సామెత లాగా "ఎక్కడ పారేసుకున్నామో అక్కడే వెతకాలి", "ఎక్కడ మొదలవుతుందో అక్కడే మార్పు ప్రారంభించాలి" అది యదార్థము.

## సాధన

సాధన చేయు కాలంలో కొన్ని దినాలవరకు, లేదా కొన్ని వారాలవరకు మనస్సు ప్రశాంతగా ఉండి సులభంగా ఏకాగ్రతను పొందుతూ శీఘ్రంగా యోగంలో అభివృద్ధి కలుగుతున్నట్లు అనిపిస్తుంది. ఆ అభివృద్ధి హటాత్తుగా ఒకనాడు నిలిచిపోతుంది. అందువల్ల ఎందుకని ఇట్లా ఉన్నది? ఏమయింది నాకు అని అనుమానం వస్తుంది. ఇలాంటి సమయాల్లో పట్టుదలగా సాధన విడువక చేస్తూ ఉండాలి. ఇలాగ కొన్నిరోజులు వృద్ధి, కొన్నిరోజులు క్షయం జరుగుతూనే ఉంటుంది. ఆ విధంగనే సాధన జరుగుతుంది. అందువల్ల మనలో మాత్రము పట్టుదల తగ్గకూడదు. మన స్థూల ప్రజ్ఞ మన పూర్తి సిస్టమ్‌లో చాల చిన్నది. మన అంతర్ సిస్టము యొక్క సహకారము మనలను ఉత్సాహ పరచుటకే చూచును. అది మనకు ఎనలేని అండ. ప్రాపంచిక ఇబ్బందులను లెఖ్ఖచేయక పట్టుదలగా సాధన కొనసాగిస్తే అది మన ఆధ్యాత్మిక ఉన్నతికి సహకరిస్తుంది.



# M.T.A.Letters

# Letter No:9

. . . . గతసంచిక తరువాయి

**22/58/1:** 3-30 నుండి 3-40 పి.యమ్.(రాత్రి)

**Pupil , Master and mediators**

శరీరములోని ముఖ్యభాగమునకు ఇబ్బంది కలుగచేయుట.




సుందరము చికిత్సా విధానములో, పిల్లవాడు ఎరుక లేకుండా పదిలపరచిన అరగని బయటి పదార్థములను వాంతి చేసుకొనుటవలన ప్రస్తుతము క్షేమముగ నున్నాడు. నాకు తెలుసు, నిశ్చయముగా పిల్లవానిలో ఎలాంటి వ్యాధి లేదు. అతని శరీరమునుండి విడుదల కావలసిన 'ఆత్మ' అతని మానసిక శరీరముతో ఎలాంటి పొరపాటు లేకుండా, క్రమభంగము కాకుండా జోడింపబడినది, కాబట్టి భయపడవలసిన పని లేదు.

**23/59/1:** ఆత్మ అనే ఆవరణ తనంత తానుగ ఏవిధముగా బంధింపబడినదో తెలియచేయగల కొన్ని ముఖ్యవాక్యములను ప్రత్యేక మూసగా ఇవ్వగలను. కాబట్టి పిల్లవానికి ఎలాంటి కీడు లేదు, కానీ చికిత్సా విధానమును 8 పి.యమ్ నుండి 9 పి.యమ్ లలో సమయపాలనతో కొనసాగించవలసినది.

**24/59/2:** మానవ వృక్షము అనే పటములో ఇది (మానవ దేహము) ఒక భాగము. మీరు తెలుసుకొని తృప్తి పడగలందులకు మానవ దేహమునకు దాని స్థానమునకు గల అనుసంధానములు ఏవిధముగ తగులుకొని ఉన్నవో వాటిని మీకు తెలియ చెప్పెదను.

(బిందు స్థానము అనగా హయ్యర్ లెవెల్ చేత ఫోకస్ అవబడే స్థానము. ఒక సర్కిల్ లో అన్నివైపులనుండి ఫోకస్ అయ్యే స్థానమును కేంద్రము అంటారు. ఆకేంద్ర స్థానములో బిందు ఫార్మేషన్ జరగాలి. కాస్మిక్ లెవెల్ లో బిందు స్థానము మాటర్ తో ఉండును. అది నిజమునకు బిందువు కాదు. దానిని సూక్షీకరించిన లేక అతి సూక్ష్మముగ విభజించిన ఇటర్నల్ బిందు స్థితి వచ్చును. ఆ ఇటర్నల్ బిందు స్థితి కదలని 'ఎంటీ'. ఆ బిందు స్థితి లోని కదలని 'మహాశూన్యమును' కదులునట్లుగ చేయుట మన యోగ లక్ష్యము. అందుకు గాను కేంద్రములోని మాటరును కూడా తొలగించ వలసియును.)

**25/60/1:** అలాంటి లింకులు అన్నియు ఆ విధముగ అనుసంధాన పరచబడినవి.

**26/60/2:** ఆ విభాగపు విధానము మీకు ఇవ్వబడుతుంది.

**27/60/3:** ఆ అనుసంధానములను విడగొట్టు విధానము రహస్యము అయినను మాస్టరుగారు ఆ విషయములను ఏరి మీ మీడియములకు అందించెదరు.

**M.T.A.Letters** 1వ వాల్యూమ్ ముగిసినది.

**M.T.A.Letters** 2వ వాల్యూమ్ మొదలు.

**M.T.A.Letters** 2వ వాల్యూమ్ లో **4-6-1910** న మొదలు పెట్టిన లెటర్ నెంబర్ **9** కొనసాగుచున్నది. **4-45** పి.యమ్.

**28/61/1 :** ఇతరుల మనస్సు, లేక జ్ఞానము తెలుసుకొనగూడని, తెలుసుకొనలేని, అతి రహస్యమైన ప్రేగులలో గల అపరిశుభ్రతతో అక్కడికక్కడ తయారయిన కీటకములను భక్షించగల క్రిములు ఉత్పత్తియగునట్లుగా చేయుటవలన, ఆ కీటకముల క్రియావిధానమువలన వచ్చెడు వ్యాధులను బలవంతముగా ఆ అల్లికలాంటి గుహ్యా పేగులలో రాకుండా చేయబడెను.

(అతి రహస్యమైన, గుహ్యా మైన పేగులు అనుట వలన పైన చెప్పిన విధానము అంతా సూక్ష్మ, అతి సూక్ష్మ దేహములలో లేక యాస్ట్రల్ దేహమున జరిగినదని



గ్రహించవలయును.

**29/61/2 :** భృత్యాన భృత్యుడు, మీయొక్క విద్యార్థి పారమార్థిక అనుభవముతో యాస్ట్రల్ ఫీల్డ్ అనుసంధానముతో పనిచేయుటవలన తృప్తి నివ్వలేని క్రియావిధానములను తొలగించి అతని (పిల్లవాని) ఆత్మను తొలగించుటకు ఉపయోగించబడిన వాటిని (దీపమును ఆర్పివేయుటకు మూసెడి మూతను) తొలగించి అతని శరీర అంచుల వరకు గల తంతులను నియంత్రించి పిల్లవాడు శరీరమును ధరించి ఉండగలందులకు ఏర్పాటు చేయబడెను.

**30/62/1 :** పైన చెప్పినట్లుగ జరుగు సమయములో ఒక స్త్రీ కి ఇది అంతయు ఒక ఊహాజనిత ఎండమావిగ కనబడుట, ఆమె చేయు అంత్యక్రియా ప్రసంగములు, బాధ కలిగించుచున్నను, వారికి తాత్కాలిక తృప్తి కలిగించు నిమిత్తము, సత్యమును దాచిఉంచుటకు, పిల్లవానికి గొడుగు మాదిరి విస్తరించిన రక్షణ కలిగించు సంరక్షణను కుదించవలసి వచ్చినది.

**31/62/2 :** ఒక త్రాడుకు వేలాడదీయబడ్డ సీసపు గుండు ఊగుచున్నట్లు పిల్లవాని ప్రాణము ఒక నాడి నుండి ప్రవహించు ప్రవాహముపై ఆధారపడి ఊగిసలాడుచున్నట్లు ఇతరులకు తెలియునట్లుగ కనబడుచున్ననూ, తట్టి వదలగొట్టు దుమ్ము మాదిరి చిలుము పట్టినట్లుగ ఇతరులు భావించుటవలన నాయంతట నేను కనుమరుగై అంతర్ముఖమై నిర్మాణ సూత్రములను పనిచేయించి ప్రాణ ప్రవాహ ప్రధాన మార్గమును ఆపినను ప్రక్క మార్గముల ద్వారా ఫలితమును(ప్రాణ అనుసంధానమును) ఇచ్చునట్లుగ చేసెదను. నూనె పదార్ధములు, ద్రవ పదార్ధములు పిండివంటలు పిల్లవాని జీర్ణాశయమును ఇబ్బంది పెట్టును.

**32/63/1 :** అబద్ధపు కొప్పు పిల్లవాని ఆరోగ్యమును, ఉదరమును బాధపెట్టునట్లుగ చేయుచున్నది.

(అబద్ధపు కొప్పు = లేక పోయినను ఉన్నట్లుగ ఉన్న శీర్ష్యభాగము. ప్రతి జీవి మానవునివరకు అందరకు శీర్ష్యభాగము లేక ముఖ్య భాగము ఘనీభవించని సూక్ష్మ స్థితులు

అయిన సూక్ష్మ, మానసిక, బుద్ధి, నిర్వాణ, పరనిర్వాణ, మహాపరనిర్వాణ లెవెల్స్ అయి ఉన్నవి. ఇవియే స్థూలమును నడుపును. అందువలన ఇవి ముఖ్య భాగములు. కానీ ఈ ముఖ్య భాగములు ప్రతి ఇండివిడ్యువల్ యొక్క మొనాడ్ కు విశ్వములోని జీవ కవర్ వలన ఒక పెట్టుడు కొప్పు మాదిరి అబద్ధపు అలంకారముగ ప్రతి జన్మయందు తగిలించుకొనుట జరుగుచున్నది. కాస్మిక్ సిస్టమ్ ద్వారా ఏర్పడిన యం.పి.యన్ వరకు గల లెవెల్స్ అసలయినవి కావు అని యం.టి.ఏ. గారు చెప్పుచున్నట్లుగ మనము గ్రహించాలి. అసలయిన ముఖ్య(శీర్ష) భాగము మొనాడ్ ల అనుఅంశ క్రమము మాత్రమే)

పిల్లవాని జననము గ్రహ సంబంధముగ జరుగలేదు. అయినను విశ్వ జీవము ఆధారముగనే శరీరము ఉన్నందున వాటి ప్రభావము ఎంతోకొంత ఉండి ఇబ్బంది పెట్టుచున్నవి. ఈ వినాశకరమైన బాధలను నేను తొలగించెదను.

**33/63/2 :** ఈ క్షణములో పిల్లవాడు మంచిగ ఉండి నవ్వుచున్నాడు.

**34/63/3 :** స్పృహవలన వచ్చిన కదలిక బుజువుగ నున్నది.

**35/63/4 :** రామ్‌కుట్టీ ముక్కుపొడి కొరకు బాధపడుచున్నది.

**36/63/5 :** దత్తత తీసుకున్నతల్లి యొక్క బుద్ధితక్కువ దీనికంతటకు కారణమై ఉన్నది.

పీపుల్స్ మాస్టర్

**37/63/6 :** నేను ఈ విధముగ వ్రాస్తున్నప్పుడు నా నిర్మాణ సూత్రములు తప్పుగా ఉన్నవి. వెంటనే సరిదిద్దవలసినది.

**38/63/7 :** అప్పటికప్పుడు ఎన్నో అడ్డంకులు పాతవి, క్రొత్తవి మొండిగా వచ్చుచున్నవి.

**39/63/8 :** అందువలన నేను వ్రాత పని ఆపుచున్నాను. గ్రహించే విధాన్ని సరిదిద్ద వలసినది.

మిగతా . . . . . రాబోవు సంచికలో



# మనసే మ(య)ంత్రం

**M.శ్యామల**

అన్నానగర్ (వెస్ట్) చెన్నయ్.

మానవుడు దివ్యుడు కావటానికి పూర్వం ప్రయత్నం చేసిన వాళ్ళు వున్నా అది వారివరకే పరిమితం కావటం ఒక కారణమైతే అప్పటికి ఉన్న సృష్టి విధానీలు దానికంతగా సహకరించక పోవటంతో అవి సఫలీకృతం కానేదేమో అనిపిస్తుంది.

యిప్పుడు సాక్షాత్ సృష్టి కర్తే తన సృష్టిలోని లోపాలను సరిచేసే క్రమంలో భూమికి దిగివచ్చి మానవుడు జన్మకు వచ్చి తిరిగి వెళ్ళే క్రమాన్ని man go route అందులో ఉన్న లోపాలు కనిపెట్టి నివారణ మార్గాలు అన్వేషించి చర్యలు అమలు చేయుట జరిగినది. దైవ పరంగా జరుగవలసిన regulations,adjustments, courses and actions జరుగుతున్నప్పుడు మానవపరంగా మనం చేయవలసింది చేయాలి కదా!

దానికి సాధన ఒక్కటే తరుణోపాయంగా చెప్పారు మాస్టరుగారు. సాధనకు నిర్ణీత సమయంలో కూర్చున్నప్పుడు మనస్సు దానిని అనుభూతించట్లేదు, దాంతో సాధన నుండి లేస్తున్నామని చెప్తారు మనలో చాలా మంది. సాధనలో బాగా కుదుర్కొన్నవారు (సీనియర్ సాధకులు) తమలో మాస్టర్ తత్వం నిరంతరంగా పనిచేయటం గమనించగలరు కాబట్టి వారికి సాధనకి కూర్చోవటం, లేవటం అంటూ ప్రత్యేకంగా ఉండదు. వాళ్ళలో 'ప్రేయర్ నడుస్తుంది'. మనం ధ్యానం చేద్దాం అనుకుంటాం. అదే తేడా. సాధారణంగా మనం మనసుస్సను ఎలా వాడుకోవాలో తెలియక ప్రొద్దున లేచింది మొదలు పనికివచ్చే, పనికిరాని ఎన్నో విషయాలను మన(సు)లోనికి dump చేస్తూ ఉంటాము. వీటన్నింటి మధ్య 6 గంటలకు ప్రార్ధనకు కూచోగానే T.V. రిమోట్‌తో ఛానల్ నొక్కినట్లుగా మనస్సు ధ్యానంలో కుదుర్కోదు.

అందుకని మనం సమయాన్ని వృథా కానీయకుండా మామూలు సమయంలో ధ్యానానికి కూర్చోగలిగినా లేకున్నా

- సత్యము, అమృతత్వము, ప్రేమ, పూర్ణ జ్ఞానము లాంటి దివ్యలక్షణాలు మనలో సదా నిలచి ఉండాలంటే మనలో పోవలసినవేమిటి?
- ప్రాణము, మనస్సు, శరీరము- వీటి ఉనికి పరస్పర సంబంధం.
- కాలము, దూరము అణువు - వీటి ఉనికి పరస్పర సంబంధం.
- మనస్సును శాశ్వతతత్వతో అనుసంధానము చేయటం.
- సూక్ష్మ దృష్టి, సూక్ష్మశరీరము పట్ల అవగాహన.
- సృష్టి ధర్మాలు-యోగ లక్ష్యము - వీటితో మాస్టర్ తత్వానికి ఉన్న సంబధం.

యిలా అంతరంగ శోధన చేసుకుంటూ మానవుడు దివ్యమానవుడు కావాలంటే మనం నడవవలసిన పద్ధతిని నిర్దిష్టం చేసుకోవాలి. దానికి భిన్నంగా మన ప్రవర్తనలో ఉన్న లోపాలను తెలుసుకొని సరిచేసుకోవటానికి పూర్తి సంసిద్ధతతో ఉండాలి.

శరీరము, మనస్సు, ఆత్మగా విడివిడగా భావించబడుతున్న ముప్పేటను ఒక్కటిగా చేసి, మాస్టరు నందు సమర్పణతో ధ్యానం కొనసాగించాలి. సాధన చేస్తూ ఉండగా ఆలోచనలు సరిచేయబడి మంచి సంకల్పాలు కలుగుతాయి. అంతరంగంలో, బాహ్య ప్రవర్తనలో మంచి మార్పును ఆస్వాదించగలుగుతాం. నిర్మలమైన అంత:కరణమే అన్నింటికీ మూలం. అపుడే కొత్త సెంటర్స్ మనలో పనిచేయటం ప్రారంభిస్తాయి.

క్రమంగా 'మాస్టర్స్ వ్యూ' ని ఫాలో కాగలుగుతిం. మాస్టరుగారితో లింక్ ఏర్పడుతుంది. ప్రపంచంలో ఏమూల చెడు ఉన్నా అది ఏదోఒక రకంగా అందరినీ భాదిస్తుంది. కనక అందరిలోను దివ్యత్వం నిండాలనే మన సంకల్పం పరమ పవిత్రంగాను, తేజోవంతంగాను, ఎలాంటి అడ్డంకులు లేని స్వ-ఇచ్ఛగా వుండాలి. సర్వ మానవోద్ధారము యోగలక్ష్యంగా ఉంటుంది.దానికిగాను సృష్టిలో జరుగుతున్న మార్పులు, సైన్స్ పరమైన అభివృద్ధి వీటి పట్ల చక్కని అవగాహన పెంచుకుందాం. ఇకముందు యోగం వేరుగా సైన్స్ వేరుగా నడవ్వు. ఇప్పటివరకు మార్మికంగా జగన్మాయగా పాత్రను పోషిస్తున్నవారు జగన్మాతగా ఉంటారు. అప్పుడు అందరిలో(ను) అందరూ మదర్,మాస్టర్ తమలో వర్క్ చేయటం తెలుసుకుంటారు. ఇదే Ful cup principle



# ప్రాణము

విశ్వ గత శక్తిని ప్రాణం అంటారు. పంచభూతాల్లో దాగి ఉండే శక్తి అదే. పదార్ధం ఐదు స్తితులలో ఉంటుందని సృష్టి సిద్ధాంతం. ఆకాశం, తేజోమయ ఆకాశం(అగ్ని) వాయువు, ద్రవం, ఘనపదార్ధం. ఇవన్నీ కూడా ఒకే సూక్ష్మాతి సూక్ష్మ మూల పదార్ధం, ఆకాశం నుండి ఏర్పడ్డాయి. పంచ భూతముల వలె మనస్సు కూడా విశ్వాంతర్గత సూక్ష్మ పదార్ధమే. మానవ మూలములు విశ్వములో ప్రవేశించినపుడు విశ్వాత్మ ద్వారా వాటి మీద ఏర్పడిన ఒక తొడుగే జీవాత్మ. ఈ ఆత్మ మొక్క సాగతీతయే ఆత్మ బుద్ధి మానస. ఇది అహంకార తత్వము. ఈ మనస్సు బాహ్యమునకు ప్రసరించునప్పుడు ప్రసరించుటకు ఉపయోగించు శక్తియే ప్రాణము. మనస్సు వెనుక ఆత్మ ఉన్నది. అదే ప్రాణాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జీవ చైతన్యం ఉన్న అన్నింటిలో ప్రాణం కనబడుతుంది. ఒకరకంగా మనస్సును ప్రాణం అని కూడా అనవచ్చు. ప్రాణం మనస్సు మమేకం అయి ఉంటవి. శక్తి వ్యక్తం కావాలంటే దానికి ఒక ఆధారము కావాలి. ప్రాణము ఒక అవ్యక్త శక్తి. దీనిని ధరించేది మనస్సు. మనస్సు ప్రాణాన్ని వ్యక్తం చేసే ఉపకరణం మనస్సు. మనస్సు చాలా సూక్ష్మ పదార్ధం.

చరాచర ప్రపంచమంతా ఆ ప్రాణ స్వరూపమై ఉంది. కల్పారంభంలో ప్రాణ శక్తి దదాపు చలన రహిత ఫ్థితిలో ఉంటుంది. సృష్టి కాలంలో అది వ్యక్తం కావటం ప్రారంభిస్తుంది. భౌతిక చలన రూపంలో, మనుష్యులలో, జంతువులలో, వృక్షములలో, నాడీ చలన రూపంలో వ్యక్తమయ్యే శక్తి ప్రాణమే. మన సంకల్ప వికల్పాలలో ప్రాణమే వ్యక్తమవుతుంది. విశ్వ అంతా ప్రాణాకాశాల సంయోగమైఉంది. మానవ శరీరం కూడా ఇలాంటిదే. ఇంద్రియ గోచరమైనదంతా ఆకాశమునుండే వెలువడుతూ ఉంటుంది. సర్వ శక్తులూ ప్రాణం నుండే వెలువడుతున్నాయి.

ప్రాణాన్ని ఒక చోటు నుండి ఇంకొక చోటుకు ధరించి ప్రవహింపచేయునది మనస్సు. ఈ మనస్సు అవచేతన - చేతన - అతీంద్రియ చేతన అనే మూడంతస్తుల్లో పనిచేస్తుంది. మనోమయభూమికను దాటిన తరువాతే యోగ సిద్ధాంతమంతా, పనిచేస్తుంది. ఆరోగ్యం చెడకుండా, మనం మన మనస్సును ఇంద్రియాలను దాటి పని చేయించటము

అనేది అభ్యాసము వలననే అలవడుతుంది.

ఒక భావమును ప్రసరింపచేయాలన్నా మనస్సదే ప్రధాన పాత్ర. ఈ భావమునకు కూడా మూడు దశలు ఉంటవి. మొదటిది ఆరంభ దశ. ఇది మన ఎరుకలో ఉండదు. రెండవది భావం ఉపరితలమునకు రావటం. మూడవ దశ అది మననుండి వెళ్ళిపోవటం. ఈ భావమును, భావమునకు అవసరమైన ప్రాణ శక్తిని మనస్సు ధరించి దానిని ఎక్కడ కేంద్రీకరిచిన అక్కడకు తీసుకొని పోవును. అప్పుడు ఈ మొత్తము ప్రక్రియకు ఇచ్ఛాశక్తి అని పేరు. ఈ ఇచ్ఛా శక్తిని ఒక రోగి పై ప్రసరింప చేసినప్పుడు ఆ రోగిని చేరునది ఆ రోగిలో పనిచేయునది ప్రాణ శక్తి మాత్రమే కానీ భావము కాదు.

ప్రాణం అంటే శ్వాశ కాదు అన్న విషయము మనం గ్రహించాలి. శ్వాశకు చలనాన్ని కలిగిస్తూ శ్వాశకు మూలమైన శక్తే ప్రాణం. ప్రాణం శక్తి రూపంలో, చలన రూపంలో వ్యక్తమౌతుంది. చిత్తం, తన చుట్టూ ఉన్న ప్రాణశక్తిని తనలోపలికి లాక్కొని దానినుండి శరీర పోషణకు కావలసిన భౌతిక శక్తులనే కాక, ఇచ్ఛా జ్ఞానాది వివిధ మానసిక శక్తులను కూడా నిర్మాణంచేస్తుంది. ఈ చిత్తం ఒక ఎలక్ట్రో మాగ్నటిక్ యంత్రం లాగా పని చేస్తుంది.

మెదడు నూతన భావలను ప్రతిఘటిస్తుంది. మనస్సు ప్రాణ శక్తి తో నూతన భావాలను నిర్మింప చూస్తుంది. మనిషి విచారణా శీలుడైన కొద్దీ, ప్రాణ ప్రవాహ వేగము పెరిగిన కొద్దీ అతను నూతన భావాలను సులభంగా గ్రహిస్తాడు. యోగము అంటే నూతన భావాలు, నూతన ఆశయాలు మనస్సు, ప్రాణముల సంయోగము వలననే కలుగును. ప్రాణము వలననే నూతన భావములకు పుష్టి ఏర్పడి వ్యక్త స్థితిని పొందును. ప్రపంచ జ్ఞానము జ్ఞానేంద్రియములతో పొంద వచ్చును. కానీ ఇంద్రియాతీతమైన అవ్యక్త ఆవరణ ఒకటి ఉన్నది. అలాంటి ఇంద్రియ అంతర్ ప్రకృతి తో సంబంధం ఉండే వేదాంత విషయాలు ప్రాణ సంయోగము వలననే అవగాహనకు వచ్చును.

మాస్టరుగారి యోగము ప్రకారము ప్రాణమును ఎలా అర్ధము చేసుకోవాలో పరిశీలిద్దాము.

ప్రాణము అనేది స్థూలాతీత ప్రజ్ఞా సంబంధమైన ఒక ఫోర్స్. అది అనేక విధములుగ అనేక అతి సూక్ష్మ, అతి పెద్ద, జీవ స్థితుల నుండి వ్యక్త మగుచున్నది. ప్రాణము



అనేది అతీంద్రియ సత్యము. ఇది ఒక స్పిరిట్యువల్ ఎలక్ట్రిసిటీ. ఇది ప్రతి మొనాడ్ నుండి ప్రవించబడే సారవంత స్వభావము.

ఒక ఇండివిడ్యువల్ కు కాన్షస్‌నెస్ ఎలాంటిదో అదే విధముగ ఒక కాన్షస్‌నెస్ కు ప్రాణము అలాంటిది. ఒక ఇండివిడ్యువల్ నుండి తన తనము ప్రవిస్తూ ఉంటుంది. దానినే మనము ఇంకొక విధంగా ఒక స్పెసిక్ నుండి వెలువడే ' యైర్ ' అంటాము. ఈ 'యైర్' స్పెసిఫిక్ ఆవరణ నుండి బయటకు ఒక ఎనర్జీ ఫారమ్ గా నెట్టబడినది. ఈ విధముగ నెట్టబడటము అవిశ్రాంతముగ జరుగుచునే ఉండును.

ఈ ఎనర్జీ ఫారమ్ ' ఫైర్ పాకెట్స్ ' గా విశ్వములో కలవు. ఈ ఫార్ పాకెట్స్ లో అంతరముగ ఇండివిడ్యువల్ యొక్క ఎపిథీలియల్ ఉంటుంది. ఆ ఎపిథీలియల్ ఇంకొక ఎపిథీలియల్ తో కలియుట వల్ల ఒక జాగరీ ఏర్పడుతుంది. ఈ జాగరీనే కాస్మిక్ ఫీల్డ్ లో ' కాస్మిక్ లైట్ ' అంటారు. ఇదియే ' కాస్మిక్ లైఫ్ ఎనర్జీ ' లేక ' కాస్మిక్ లైఫ్ ఫోర్స్ '. ఎపిథీలియల్ ను ' ఇండివిడ్యువల్ లైఫ్ ఫోర్స్ ' అంటారు. ఈ ఇండివిడ్యవల్ లైఫ్ ఫోర్స్ ను మనము డైరెక్ట్ లైన్ ద్వారానే పొందగలము. మనలో మాస్టర్ గారి కరుణ పనిచేస్తేనే మన సొంత లైఫ్ ఫోర్స్ మనదాకా వస్తుంది.

మనము డైరెక్ట్ లైన్ లో ఉండి మన సొంత ప్రాణ శక్తిని గ్రహించి అది మనలో పనిచేసేట్లుగా సంకల్పము చేసిన అది మనలోని మలినములను ప్రక్షాళన చేయగలదు. అందువలన మనము శారీరక స్వస్థతను పొందగలుగుతాము. మనము డైరెక్ట్ లైన్ లో పనిచేయునప్పుడు, మనము మన సొంత ప్రాణ శక్తిని గ్రహించి ఉపయోగించుకొను నప్పుడు పరదేశీయమయిన కాస్మిక్ ప్రాణ శక్తిని కూడా ఒకే సమయమున గ్రహించిన ఈ రెండు ఒకదానికొకటి వ్యతిరేక దిశలలో పనిచేయుట వలన, ఈ రెంటి మధ్య సమన్వయము కుదరక, అనవసర ఘర్షణ ఏర్పడి ఉపశమనము కలుగదు. ఈ విషయమును యం.టి.ఎ. గారు వారి లెటరు నెంబరు.9 లో 47/68/2 విశదీకరించిరి, గమనించ వలసినది.

మనము సూర్యుని ద్వారా కానీ, చంద్రుని ద్వారా కానీ, మరి ఏ ఇతర గ్రహములద్వారా కానీ పొందే కాంతి లేక ప్రాణ శక్తి డైరెక్ట్ లైన్ ద్వారా పొందేది అవదు. అది పరదేశీయమే. దానిని పొందినందువలన అనవసర క్రియా విధానమే జరిగి కాలయాపన,

ఉపశమన విఘాతము జరుగును.

మనయోగములో ఎవరి రోగ నివారణకు వారి సోర్స్ నుండి వారికి ప్రాణ శక్తిని అందించుట జరుగును. ఇది మనయోగములోని ప్రత్యేకత.

ఒక ఇండివిడ్యువల్ సోర్స్‌ను ఏదేని ఒక థాట్ తాకిన ఆ థాట్ ను ఆ సోర్స్ ప్రాణ శక్తిగా మార్చును. ఆ ప్రాణశక్తి ఆ ఇండివిడ్యువల్ యొక్క ఆరా లో ఆ థాట్ యొక్క కంపన సామర్థ్యమును బట్టి దాని అనుకంపనము పనిచేయును. ఇదియే ట్రీట్‌మెంట్ లోని క్రియా విధానము. సోర్స్ ను తాకు సంకల్పము తనదైనను కావచ్చును మరి ఇతరుల దైనను కావచ్చును.

ఇప్పటివరకు ఒక మహానుభావుడు తన సంకల్ప శక్తితో విశ్వ ప్రాణమును ఒక అస్వస్థునిపై కేంద్రీకరించి అతనికి ఉపశమనమును కలుగజేయుట అందరికి తెలిసిన విషయమే. ఆ మహానుభావుడు ఆశక్తిని అతని జాతకములోని గ్రహ స్థితిని బట్టి బట్టి కలిగి ఉండును. కానీ మనయోగములో ఆపరేటరుకు అలాంటి అవసరము లేదు. మాష్టరుగారి ఆదేశము ఉన్న ప్రతివాడు ప్రాణ ప్రవాహమును అస్వస్థునిపై గురి పెట్టి ఉపశమనమును చేకూర్చగలడు.

మాష్టరుగారు ఒక పిక్చర్ లైఫ్ ఫ్లో ను ఇవ్వగలదు అని చెప్పినారు. ఎవరికి వారు తన పిట్యుటరీ నుండి వెలువడిన స్పేస్-పిక్చర్ పై తన మనసుస్సును లగ్నము చేసిన తన హిడెన్స్ నుండి పిట్యుటరీకి అక్కడినుండి స్పేస్-పిక్చరుకు తద్వారా క్రింది లెవెల్స్‌కు తన సొంత లైఫ్ ఫ్లో అవుతుంది. అవి తన సొంత నిర్మాణ సూత్రములను తన శాశ్వత రూపనిర్మాణమునకు ఉపయోగించును. ఒక ఇండివిడ్యువల్ యొక్క రూపముపై ధారణ చేసి సంకల్పమును ఆ పిక్చర్ పై కేంద్రీకరించిన ఆ సంకల్ప శక్తి సామర్థ్యములు ఆ ఇండివిడ్యువల్ ఆరా లో పని చేసి అతని అస్వస్థతను తొలగించి అతనికి ఉపశమనము తద్వారా విశ్వాశము కలిగించును.



# మనయోగము- పారిభాషక పద వివరణ

## స్పేస్ - టైమ్ - పిక్చర్

ఆకాశము, అవకాశము (ఉండుటకు అవకాశము కలుగజేయునది), అంతరము, దిగంతరము (దిక్కుల మధ్య ఉన్నది) మొదలగు పర్యాయపదములతో తెలియజేయబడునది స్పేస్. ఆకాశము అనగా ఎల్లలు లేని పొడవు, వెడల్పు, లోతు అనే మూడు కొలతలు గలదై అట్టి కొలతలు గల వస్తువుల సారూప్య సంబంధములో ఉన్నటువంటి స్తలములతో ఉన్నటువంటిది. అనేక స్తలములతో ఉండి ఇంకా అనేక స్తలములకు అవకాశము ఇవ్వగలిగినది స్పేస్. ఈ స్పేస్ కూడా వ్యక్తము అవ్యక్తము అని రెండు రకములు. స్థూల ఆకాశము వ్యక్త స్థితి. స్థూలాకాశము మూడు నిడివికొలతలతో కలగి ఉన్నను శాస్త్రజ్ఞుల ప్రకారము అది నాలుగు డైమెన్షన్స్ కలిగినదిగానే ఉన్నది. ఆ నాలుగవ డైమెన్షన్ కాలము. ఒకేసారి సృష్టి కాబడి ప్రత్యక్షమై నాలుగు నిడివికొలతలతో ఎడతెరపి లేకుండా ఉండేటటువంటిదే ష్పేస్ కాలము. స్పేస్ కాలమ్ అనంతము. దీనికి అంతరముగ అది వ్యక్తమగుటకు ముందు 13 దశలలో 13 అవస్థలుగ క్రమముగ ఆవిర్భవిస్తూ ఏర్పడినది.

సృష్టిలోని అన్ని అంశములను అవగాహన చేసుకొనవలయునన్న స్థూలాకాశమునకు ప్రధానమైన ప్రాధాన్యతకలదు. స్పేస్ లేకుండా ఏ అస్థిత్వమును ఊహించలేము. శాస్త్రజ్ఞులకు వ్యతిరేకముగ తత్వ పరిశోధకులు అయిన బ్రహ్మజ్ఞులు ఈ రెంటినీ విడివిడిగనే దర్శించిరి. ఆకాశమును ఈ సృష్టికి మూల వస్తువుగ, మూల భూతముగ, మూల పదార్ధముగ, మూలద్రవ్యముగ పరిగణించిరి. ఈ సృష్టికి క్రమ విధానమును కల్పించుటకు, ప్రతి అనుభవవ నిర్మాణమునకు ఆకాశము మూలభూతమై ఉన్నదని బ్రహ్మజ్ఞులు అభిప్రాయపడిరి.

కెంట్ అనే శాస్త్రజ్ఞుడు ఆకాశమును ఒక ఉనికి (a being)అనిరి. అది దానికదే వాస్తవము. అన్ని వాస్తవములకు సంబందము కలిగినటువంటిది. స్పేస్ అనేది సహజ

జ్ఞానమునకు ముందునుండి ఉన్నటువంటి అతి స్వచ్ఛమైన మూల భూతముగ

పరిగణించవచ్చును అని అనిరి. ఇది గ్రావిటేషన్ ఫీల్డ్ లో తన సహజత్వమునకు భిన్నముగ ప్రవర్తించును. గురుత్వాకర్షణ ఎక్కువగా గల స్తలములలో టైమ్ అనేదాని వేగము మందగించును. కాంతికిరణము ఆ స్థానములో వంగును. అందువలన గ్రావిటేషన్ ఫీల్డ్ కు దూరముగనున్న స్పేస్‌ను సహజ ఆకాశముగ పరిగణించ వచ్చును అనిరి.ఇంకొక శాస్త్రజ్ఞుడు అన్ని స్థలము (place) ల కూడికయే స్పేస్ అనిరి. ఆక్రమించని స్తలమును, ప్రదేశమును స్పేస్ అనిఅనిరి.

ఒక ఫామిలీలో గల వ్యక్తుల బంధుత్వమునకు గల సంబంధము లాంటిదే స్పేస్ కు వస్తువుకు గల సంబంధము. కుటుంబములోఒక వ్యక్తి లేనప్పుడు బంధుత్వమే లేదు. ఒక కుటుంబములోనికి నూతన వ్యక్తి వచ్చిన నూతన బంధుత్వము నూతనముగ వచ్చును. స్పేస్ లో నూతన వస్తువు ఆవిర్భవించిన ఉన్న అన్ని వస్తువులతో బంధము ఏర్పడినట్లే. అప్పుడే దానికి కాలముతో సంబంధమేర్పడును.

విశ్వ సృష్టి విషయకమైన స్పేస్ తో కూడి ఉన్న ఈ ఆకాశము నకు ఏరూపము ఉన్నది అని ఎంత తరచి చూచినను దాని వ్యాపకత్వమును, వ్యాపకత్వవేగమును గమనించిరిగానీ దాని ఆకారము ఇది అని ఇదమిద్ధంగా తెలుసుకొనలేకపోయిరి. స్పేస్-టైమ్ అనేది బిగ్ బాంగ్ ద్వారా ఏర్పడినది. అప్పటినుండి అది నిరంతరము పొడిగింపబడుచునే ఉన్నది. ఇది శాస్త్రజ్ఞుల అభిప్రాయము. కానీ బ్రహ్మజ్ఞులు స్పేస్, టైమ్ రెండూ రెండు అంశములు అని అనిరి. బిగ్ బాంగ్ కు ముందే స్పేస్ ఉన్నదనియు అది సూక్ష్మ దశలో ఉన్నదని అభిప్రాయ పడిరి.

స్పేస్ లో మనము ఒక స్థలమునుండి ఒంకొక స్థలమునకు పోవచ్చును, కానీ కాలములో వెనుకకు ముందుకు పోలేము అనేది అందరకు తెలిసిన విషయమే. అందువలన స్పేస్ కు నాలుగు డైమెన్షన్‌లను ఆపాదించలేము. అది ఊహాతో కూడిన కొలమానమే. ఊహ నిత్యమైన కాలము అబద్ధమగును. కాలము ఇండిపెండెంట్ డైమెన్షన్ అయి ఉండవలయును కానీ కాలమునకు సాపేక్షత మాత్రమే కలదు కానీ



స్పేస్ మాదిరిగా నిత్యమైనది కాదు.

న్యూటన్ మహాశయుడు కాలము గురించి చెప్తూ సాపేక్ష కాలము నకు భిన్నముగ, దానిని తెలుసుకొనువానికి తెలుసుకొనదగినదై సంపూర్ణము, స్వతంత్రము అయినదిగా ఉండి అవిరుద్ధత, అనుగుణము కలిగి పురోగమనము చెందుచూ కాలము కలదు అని చెప్పిరి. దానిని absolute time అనిరి.మహాజ్ఞానులు త్రికాలములను ఏకకాలమున అనుభవమునకు తెచ్చుకొనగలరని చెప్పుదురు. ఆందువలన స్పేస్‌కు నాలుగు డైమెన్షన్‌లు ఉన్నవను శాస్త్రజ్ఞుల సిద్ధాంతమును వాస్తవముగ పరిగణించవచ్చును.

నిత్యమైనదానిని ఆలోచించిన అది త్రికాలములకు భిన్నమైనది అయి ఉండవలయును. అప్పుడు సాపేక్ష సిద్ధాంతము ఆ ఆవరణలో పనిచేయదు. మరి దానిని ఊహించుట మానవ మేధస్సుకు అందని విషయము. న్యూటన్ చెప్పిన absolute time అదేనేమో. కొలతలు లేని స్థలములతో కూడిన ఎబ్సల్యూట్ స్పేస్ టైమ్ నే సత్యము నిత్యము అయిన స్పేస్ అయి ఉండవచ్చును. సంపూర్ణ అధికారిక పరమ నిశ్చయ సత్య నిత్య (ఎబ్సల్యూట్ స్పేస్ టైమ్) మైయినది తన స్వంత స్వభావమై పరాధీనత లేనిదై ఎల్లప్పుడూ అదే విధముగ మార్పులేనిదిగ ఉండునదిగ ఉండును. అలాంటి అస్థిత్వమునకు గల సాపేక్ష స్తలము అది తనలో చలించగలుగు నిడివిని పరాధీనతలేని నిత్య చైతన్య స్వతంత్ర స్థలము (ఎబ్సల్యూట్ స్పేస్ టైమ్) గ పరిగణించాలి. ఎబ్సల్యూట్ మోషన్ ఇన్ ఎబ్సల్యూట్ స్పేస్ టైమ్ అనగా తన భావము భాషాతీతమై ఇంకొక అస్థిత్వమునకు అందించటమే. ఈ విషయములు సాధారణ విశ్వసృష్టిలోని క్రియావిధానములతో సరిపోల్చలేము.

స్థూలావరణలోని సహజ ఆకాశమును శూన్యముగ పరిగణించలేము. శూన్యము స్థూలాకాశము కంటే సూక్ష్మమైనది. అట్టి శూన్యములో కూడా ఎలక్ట్రికల్ మరియు మాగ్నెటిక్ ఫోర్స్‌లు ఫీల్డ్‌లు ఉన్నట్లుగ సైన్స్ గమనించగలిగినది. ఈ ఫోర్స్‌లకు మూలము అయిన అస్థిత్వములు మహాశూన్యములో గలవని మాస్టరుగారు చెప్పిరి.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# పరిప్రశ్న

## అర్పణం అంటే ఏంచేయాలి?

మన యోగ పద్ధతిలో యోగములో చేరిన ప్రతి సాధకుడు నా శరీరమును, మనస్సును, ఆత్మను అర్పణము చేయుచున్నాను అనుచున్నాడు. అర్పణం చేసాను అని కండ్లు మూసుకుంటే సరిపోతుందా? శరీరం అర్పణం చేసాము అనుకొని కదలకుండా కొంత ప్రయత్నంతో దోమలు కుట్టినా, కండరములు నెప్పులు పుట్టినా కూర్చోగలం. కొంత కాలము గడచిన మీదట క్రమముగ అలవాటయి సహజముగ కూర్చొనుట కుదరగలదు. కానీ మనస్సును ఆదే విధముగ నిలకడగా ఉంచుట చాల కష్టము. అది చంచలముగ అనేక విషయములను ఆలోచించుచునే ఉండును. దానిని కట్టడి చేయుట అంత శులభముకాదు. మనస్సునే అర్పణము చేయుట చేత కాక పోయిన మరి ఆత్మను అర్పణము చేయుట ఎట్లు కుదురును. అందువలననే పూర్వ పద్ధతిలో పూజా విధానమును ఒక దానిని ఏర్పరచిరి. దానివలన మనస్సు క్రమేపి పూజా విదానములో నున్న దేవతా విగ్రహము పై లగ్నమగును. క్రమముగా మనస్సు ఆ రూపముతో మమేకమగును. కానీ మనయోగములో విగ్రహారాధన అవసరములేదు అనిరి. మరి మన యోగములో మనము ఏమి చేయాలి?

మనయోగములో ఇనీసియేషన్ అనే ప్రకియ ప్రవేశ పెట్టిరి. ఈ ప్రకియ సక్రమముగ జరిగిన మరుక్షణమునుండి మనలో మాస్టరుగారి కరుణా కిరణము ప్రవేసించి క్రమముగ మన సిస్టం మొత్తం లో వ్యాపించుటకు ప్రయత్యము చేయచునే ఉండును. ఈ కార్యక్రమము మనము మనయోగములో చెప్పబడిన అక్ష్యమును చేరువరకు అవిరామముగ మనలో పనిచేయుచునే ఉండును.

మన సిస్టం లో అని పైన చెప్పుటకు అర్ధము మన శరీరములో మాత్రమే అని కాదు. మనకు గల శరీర మండలము (స్థూలము నుండి మహా పర నిర్వాణా వరకు గల అన్ని రూప స్థితులు), అశరీర మండలము(మహా పర నిర్వాణా పైన గల సూక్ష్మాతి సూక్ష్మ స్థితులు) మొత్తము అని అర్ధము.



మనము మన శరీరమును అర్పణము చేయుచున్నాము అని అప్రయత్నముగ శరీరములో, మనస్సులో జరుగు చలనాదికములను గమనించుచూ ఉన్న చాలును. మాస్టరుగారి కిరణము దాని పని అది చేసుకొనుచూ పోవును. ఇక్కడ గమనించుచూ అన్న విషయము మన ప్రమేయముతో జరుగ వలసిన విషయము. ఈ పని మనము నిజముగ కనీసము సాధన సమయములో చేయుచున్నామా? అని ప్రతి క్షణము గమనిస్తూ ఉండాలి. గమనించక పోతే మాస్టరుగారి కరుణ పనిచేయదా? మాస్టరు గారి కరుణ పని చేయాలంటే వారు పెట్టిన షరతులను మూడింటిని మనము తప్పక పాటించాలి. అవి ఏమిటంటే 1. పంక్చ్యువాలిటీ, 2. సిన్సియారిటీ 3. ఒబీడిఎన్స్. సాధన నిమిత్తం ఈ మూడింటినీ పాటించిచూ మన గైడ్ (ఫిజికల్ మాస్టర్) గారు ఇచ్చు సూచనలను పాటించవలయును. అప్పుడు జరుగ వలసినదంతయు జరుగును.

ప్రతి వానికి ఒక స్థూల సూక్ష్మములతో కూడిన ఒక సిస్టమ్ ఉన్నది. దానిని మాస్టరుగారు స్వదేశము అనినారు. మనయోగములో మన స్వదేశమును శుద్ధి చేయుటకు స్వంత మూలము ద్వారా పరబ్రహ్మ ప్రమేయము సరాసరి పని చేయును. ఇట్లు పనిచేయుటకు మన స్వ దేశము వరకు ప్రాణ ప్రవాహము కొరకు కాలువను ఏర్పాటు చేయవలసి ఉన్నది. అందు నిమిత్తం మన ఫిజికల్ మాస్టరు గారి దేశమును ఆసరాగా చేసుకొనుట జరుగును. అందువల్ల మనయోగములో ఉన్నతిని పొందవలయునన్న ప్రతి సాధకుడు తన గైడ్ యొక్క సిస్టమ్ పైన మనస్సును లగ్నము చేయవలసి ఉన్నది. ఆయన సిస్టమ్ మనకు వచ్చు ప్రాణ ప్రవాహమునకు ఒక గేట్ లాంటిది. అందువలననే ప్రతి సాధకుడు ధ్యాన స్థితిలో తన గైడ్ రూపమును చూచుట జరుగుచున్నది. సాధకుని మనస్సుకు వచ్చు అన్ని పారమార్థిక సూచనలు తన గైడ్ ద్వారానే వచ్చు చున్నట్లుగ గుర్తించవలయును. అందువలన మనము మన గైడ్ యొక్క హయ్యర్ లెవెల్ లోని సూక్ష్మ రూపము పై మనస్సును అగ్నము చేసి మన సిస్టమ్ లో జరుగు మార్పులను చేర్పులను గమనించుట వల్లనే మన సిస్టమ్‌ను అర్పణము చేసిన దానితో సమానమగును. రావలసిన ఫలితమును పొందగలుగుదుము.

# సంతాపం

శ్రీ గుదె వెంకట నరసింహా మూర్తి 9-6-2012 న పరమపదించిరని తెలుపుటకు చింతించుచున్నాము. వీరు గుదె కోటయ్య గారి పెద్ద కుమారులు. గుదె కోటయ్య గారు పిడుగురాళ్ళ యోగా స్కూల్ నిర్మాణ కార్యక్రమములో ముఖ్య పాత్ర వహించిరని మేము వినియున్నాము. వారి పిల్లలు అందరు యోగ సాధకులే. వీరు 26-9-1948 న జన్మించిరి. వారు చిన్నతనమునుండి సుపరిచితులే. వారు 20వ ఏటనే యోగములో చేరిరి. నరసింహ మూర్తి గారు యోగమును అతి శ్రద్ధతో చేసుకున్న సాధకులు. వీరు శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారి వద్ద యోగములో చేరిరి. ఇది అందరకు తెలిసిన విషయమే. కానీ గుదె కోటయ్య గారు చివరి వాడికి తప్ప వారి పిల్లలందరకు వాళ్ళు పుట్టిన వెంటనే యం.బి.యస్. గారి వద్ద యోగా సభ్యత్వ ఫీస్ ను చెల్లించిరట. అందువలన వీరు యం.బి.యస్. గారి వద్ద నే యోగములో చేరినట్లుగ భావించెదరు. కానీ పిల్లలందరు జె.కె.యమ్. గారి గైడెన్స్ లోనే సాధన చేసిరి. సమయపాలన, సిన్సియారిటీ, అణకువ లతో సాధన చేసి శ్రద్ధాసక్తులు గల సాధక నమూనా గ ఉండిరి.

వీరికి చాలా సంవత్సరముల క్రితము వీపు పై పుండు వచ్చి సెప్టిక్ అయినది. వీరు దానిని యోగా ట్రీట్‌మెంట్ ద్వారనే సయము చేసుకొనిరి. ఐదారు సం॥ ల క్రితము వీరి నివాస ఆవరణ లో ప్రేతాత్మలు వెంటబడుచున్నట్లుగ చెప్పిరి. వీటికి జన్మను ప్రసాదింపమని రోజూ ప్రార్ధన చేసెడి వారట. అవి కూడా వీరి ప్రక్కన వీరు ధ్యానము చేసుకొనునప్పుడు వీరి వద్దనే కూర్చునేవి అని చెప్పిరి. కొంత కాలమునకు అవి కనుమరుగైనట్లు చెప్పినారు.

వీరికి మూడు సంవత్సరముల క్రితము పక్షవాతము వచ్చినది. గురువుగారి పర్మిషన్ లేకుండా ట్రీట్ మెంట్ చేయుట వలననే తనకీగతి పట్టినదని అయన అభిప్రాయము. చాలారోజులు మంచములో ఉండిరి. వీరి సాధన వీరి అవసాన సమయమున ఉపయోగ పడలేదని వీరి కుటుంబ సభ్యులు బాధ పడిరి. చివరి రోజులలో వీరి చివరి తమ్ముడు సేవ చేసినాడు.



వీరు శ్రీవారి సమ్ముఖమున ఆనందమయ తృప్తిని పొందుదురని నమ్మెదను.

ఇట్లు

అతని మిత్రుడు నారాయణమూర్తి

## సభ్యులకు విజ్ఞప్తి

2012వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

SBH A/C No:62203042790, J.Narayana Murthy

IFSC code No: SBHY0020815

లో జమచేసి మాకు వారి అడ్రసుతెలియ చేయవలసినది.

ఎడిటర్

జె.నారాయణమూర్తి

అడ్రస్ :

**J. Narayana Murthy**, Cell: 98495 22671,
12-118, Janapadu Road, Piduguralla - 522 413,
Guntur Dist., A.P.

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపవలసినది.